తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
20 ఆగష్టు 2026
పేజీలు : 8

# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ

## ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు
- - గత పదేళ్లలో రూ.900 కోట్ల రహదారి పనులు.. ప్రస్తుతం రూ.1,700 కోట్ల పనులు మంజూరు
- ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి
- ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేసేలా చర్యలు
- సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు కృషి చేస్తాం
- హెచ్ఏఎం విధానంలో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం కాంట్రాక్టర్ భాగస్వామ్యం
- సుల్తానాబాద్ మండలంలో రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

వార్తా లోపలి పేజీలో








ప్రజా సంక్షేమంతో

## పాటు అభివృద్ధికి పెద్దపీట

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, మంథని నియోజకవర్గాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, సభ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ విజయరమణ రావుతో కలిసి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రతి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సుల్తానాబాద్, మంథని ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు, ప్రజా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర మంత్రుల సహకారంతో పెద్దపల్లి జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే
# ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం
## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

దుద్దెనపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభం




వార్తా లోపలి పేజీలో

## అటవీ ప్రాంత సంరక్షణ కోసం సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 జనంసాక్షి :** జిల్లాలో అటవీ ప్రాంత సంరక్షణ కోసం వివిధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, అటవీ భూముల ఆక్రమణల నిరోధం, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ శాఖ అధికారులు, సిబ్బందిపై దాడులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు చేపట్టడం, వనమహోత్సవం కింద విరివిగా మొక్కలు నాటడం, జల సంరక్షణ కార్యక్రమాల అమలు, వాల్టా చట్టం అమలు, అనువైన అటవీ ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం తదితర అంశాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లాలో అటవీ శాఖపరంగా నెలకొని ఉన్న పరిస్థితుల గురించి జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ పాటిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో 20 శాతానికి పైగా 86947.11 హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉందని తెలిపారు. అయితే, సిరికొండ, కమ్మర్పల్లి, కాల్పోల్ తండా, డీ.బీ.తండా, చందూర్ తదితర ప్రాంతాలలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, కబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల తోడ్పాటు అవసరం ఉందని అన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, అటవీ ప్రాంత సంరక్షణకు ఆయా శాఖలు ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు తప్పకుండా తగిన సహకారం అందించేలా మిగతా 12లో

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19( జనం సాక్షి)జిల్లా కేంద్రంలోని 38వ వార్డులో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని చైర్పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంతరావు, ఏఈ వేణు ప్రసాద్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, అక్తర్, వార్డు ఆఫీసర్ స్నేహలత, నాయకులు అమీర్, శ్రీకాంత్, వేణు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విశాల షాపింగ్ మాల్ వద్ద తప్పిపోయిన ఐదేళ్ల బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన కామారెడ్డి పోలీసులు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనం సాక్షి)కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ రోడ్డులో ఉన్న విశాల షాపింగ్ మాల్ వద్ద బట్టలు కొనుగోలు చేసేందుకు వచ్చిన దంపతుల ఐదేళ్ల కుమారుడు తప్పిపోగా, అప్రమత్తమైన ఆటో డ్రైవర్ బాలుడిని పోలీస్ స్టేషన్కు అప్పగించారు. ఇస్రోజివాడికి చెందిన కంచర్ల శంకర్, పావని దంపతులు తమ ఐదేళ్ల కుమారుడు అన్విక్తో కలిసి బుధవారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటలకు విశాల షాపింగ్ మాల్కు వచ్చారు. ఈ సమయంలో అన్విక్ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయాడు. బాలుడిని గుర్తించిన ఆటో డ్రైవర్ కొంక ప్రసాద్ వెంటనే కామారెడ్డి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. ఎస్పీ సూచనల మేరకు పోలీసులు బాలుడి వివరాలను తెలుసుకుని, విలేజ్ గ్రూపులు, మీడియా ద్వారా బాలుడి సమాచారం మరియు వివరాలను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న అన్విక్ తల్లిదండ్రులు కామారెడ్డి పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. పోలీసులు బాలుడిని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. బాలుడిని గుర్తించి పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్ కొంక ప్రసాద్ను పోలీసులు అభినందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చడంలో సహకరించిన పోలీసుల చర్యను స్థానికులు ప్రశంసించారు.

## ఎన్ సీ సీ ఎంపిక ప్రక్రియ చేపట్టిన బెటాలియన్ అధికారులు

గోదావరిఖని జిల్లా ప్రతినిధి ఆగస్టు 19, జనంసాక్షి :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరానికి గాను ఎన్సిసి ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తం 23 ఖాళీలకు గాను 45 మంది విద్యార్థులు పోటీ పడగ 11 మంది అమ్మాయిలు,12 మంది అబ్బాయిలు ఎంపిక అయ్యారు. ఎంపిక ప్రక్రియను కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ భూక్యా తిరుపతి, 9 తెలంగాణ బెటాలియన్ సుబేదార్ రమేష్ థాపా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జై కిషన్ ఓఝా మాట్లాడుతూ ఇజెన్సిసీలో చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్సిసి వల్ల క్రమశిక్షణ, సమయపాలన అలవడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకోవడానికి ఎన్ సి సి తోడ్పడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# సాగునీరు రోడ్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



ఇల్లంతకుంట,ఆగస్టు19 (జనంసాక్షి):ఇల్లంతకుంట మండలంలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మానకొండూర్ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి అనంతారం చెరువులోకి నీటిని విడుదల చేయడం ద్వారా బిక్కవాగు ప్రవహించి పరిసర గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 11వ ప్యాకేజీ కాలువ ద్వారా ఎర్రకుంటను నింపాలని విజ్ఞప్తి చేశారు. పెద్దలింగాపూర్, రామోజీపేట, చిక్కుడు వానిపల్లె, వెల్జిపురం, గుడపల్లె, ఓగులాపురం, రహీంఖాన్పేట, అనంతారం, వల్లంపట్ల, కందికట్కూర్ గ్రామాల సాగునీటికి ఈ కాలువ కీలకమని వివరించారు. ఇల్లంతకుంట నుంచి సిద్దిపేట, రేపాక మీదుగా బెజ్జంకి, అలాగే అనంతారం, రహీంఖాన్పేట, వెల్జిపూర్ మీదుగా సిరిసిల్ల వరకు డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇల్లంతకుంట--అనంతారం--చీర్లవంచ మార్గంలోనూ డబుల్ రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. వల్లంపట్లలో హైలెవల్ బ్రిడ్జి, అనంతగిరి నుంచి పెద్దలింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. మండలంలోని ప్రధాన బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు తాళ్లపెల్లి నుంచి గూడెం బేగంపేటను కలిపే రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. మిడ్ మానేరు కుడికాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి మిడ్ మానేరు ఎస్ఈకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సంబంధిత మంత్రితో తానే స్వయంగా మాట్లాడి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మండల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఉట్కూరు రమణ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మామిడి రాజు వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# యూరియా కోసం చెప్పులనే క్యూలో పెట్టిన రైతులు




గంభీరావుపేట, ఆగస్టు 19 (జనంసాక్షి): వ్యవసాయ పనులు ఊపం దుకోవడంతో యూరియాకు డిమాండ్ పెరిగింది. అయితే అవసరానికి సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం వద్ద మంగళవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడటంతో కొందరు రైతులు తమ చెప్పులను వరుసగా పెట్టి క్యూలో తమ స్థానాలను కాపాడుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గంభీరావుపేట పీఏసీఎస్లో ఆన్లైన్ ద్వారా 1,132 యూరియా బస్తాలు అందుబాటులో ఉంచడంతో రైతులు పెద్ద ఎత్తున బుకింగ్ చేసుకున్నారు. దీంతో తెల్లవారుజామున 6 గంటల నుంచే రైతులు గోదాం వద్దకు చేరుకుని యూరియా కోసం ఎదురుచూశారు. సమయం గడిచేకొద్దీ రైతుల సంఖ్య పెరగడంతో గోదాం ముందు భారీగా క్యూలు ఏర్పడ్డాయి. యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో కొందరు రైతులు తమ చెప్పులను క్యూలో వరుసగా పెట్టి తమ స్థానాలను గుర్తించుకున్నారు. రైతులు అక్కడే ఉండి గంటల తరబడి వేచి ఉండలేక చెప్పులను పెట్టి తమ వంతు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో యూరియా కొరత, పంపిణీ తీరుపై రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రస్తుతం వరి పంట కీలక దశలో ఉండటంతో పంటకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించాల్సిన పరిస్థితి ఉంది. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా తగినంత నిల్వలు అందుబాటులో ఉంచి, పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. మండలంలోని అన్ని పీఏసీఎస్లు, ఎరువుల కేంద్రాల్లో యూరియా నిల్వలను పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అడుగడుగునా గుంతలు ముందుకు సాగని మైలారం అభివృద్ధి







సిరికొండ, ఆగస్టు 19( జనం సాక్షి ): సిరికొండ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మైలారం గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని అంతర్గత రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లపై పెద్దఎత్తున నీరు నిలిచి, గుంతలు బురదమయంగా మారుతున్నాయి. గ్రామంలోని పలు వీధుల్లో రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయి. ఎక్కడ చూసినా గుంతల్లో వర్షపు నీరు నిలిచి ఉండటంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ వెళ్లే క్రమంలో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం తగ్గిన తర్వాత కూడా గుంతల్లో నీరు నిలిచి ఉండటంతో దోమలు వృద్ధి చెందడంతో పాటు పరిసరాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు రోడ్లపై నడిచేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు గ్రామంలోని కొన్ని వీధుల్లో వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సిరికొండ మండల కేంద్రానికి సమీపంలోనే ఉన్న మైలారం గ్రామంలో రోడ్ల పరిస్థితి ఇలా ఉండటంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు గ్రామంలోని రోడ్ల పరిస్థితిని పరిశీలించి, గుంతలను పూడ్చడంతో పాటు అవసరమైన చోట నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి గ్రామంలోని రోడ్లను అభివృద్ధి చేయాలని, వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని మైలారం గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శానిటేషన్ పనులపై చైర్‌పర్సన్ ఆకస్మిక తనిఖీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 1వ, 17వ వార్డుల్లో కొనసాగుతున్న శానిటేషన్ (పారిశుధ్య) పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డుల్లో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ, రోడ్లు, డ్రైనేజీల శుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. శానిటేషన్ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ సిబ్బందికి చైర్‌పర్సన్ సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే



లక్ష్యంగా పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని చైర్‌పర్సన్ కోరారు. పట్టణ పారిశుధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో స్థానిక కౌన్సిలర్లు గడ్డం మహేష్, లోలం శ్రీనివాస్, కమిషనర్ పర్వతాలు, డీఈ హన్మంతారావు, ఏఈ వేణు ప్రసాద్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, నాయకులు అమీర్, శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, సంబంధిత వార్డుల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఒక ఫోటో వేల మాటలు చెప్పగలదు ఫోటో జార్నలిస్టుల సేవలు అమోఘం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 జనం సాక్షి** :ఒక ఫోటో వేల మాటలు చెప్పగలదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ప్రెస్ ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటో గ్రఫీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ అంటే కేవలం కెమెరా ఆపరేటర్ కాదని, సమాజంలో జరిగే మంచి, చెడు, చారిత్రక సంఘటనలను భవిష్యత్ తరాలకు భద్రపరిచే వారన్నారు. చరిత్రలోని ఎన్నో ముఖ్య ఘట్టాలు ఫోటోల ద్వారానే మనకు గుర్తుండిపోతాయన్నారు. ప్రకృతి విపత్తులు, సామాజిక కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, విజయాలు, ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకురావడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకం అని చెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషిజర్నలిస్టుల చిరకాల వాంఛ ఇళ్ళ స్థలాల కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.



గతంలో అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నిజామాబాద్ జర్నలిస్టుల్లో ఐక్యత ఉంటుందని, ఇదే ధోరణితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రతన్, ప్రధాన కార్యదర్శి భానూతేజ, గౌరవ అధ్యక్షుడు గోవిందరాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్, వాగ్మారే, కోశాధికారి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజు, సీనియర్ ఫోటో గ్రాఫర్ బాలరాజు, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు నాగేష్, సీనియర్ ఫోటో గ్రాఫర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనం సాక్షి)**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (ప్యాజ) సమావేశం బుధవారం నిజామాబాద్‌లో నిర్వహించారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: షబ్బీర్ అలీప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని అన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత పటిష్టంగా నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసి, బూత్, మండల, నియోజకవర్గ స్థాయిల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ద్వారా పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. యువజన, మహిళా, విద్యార్థి, కార్మిక, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ అనుబంధ విభాగాలను మరింత క్రియాశీలం చేయాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి: మహేష్ కుమార్ గౌడ్టీపీసీసీ అధ్యక్షులు





మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. బూత్ స్థాయి కమిటీలను మరింత క్రియాశీలం చేసి ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: సీతక్కఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు ముందుండాలని తెలిపారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, ఎమ్మెల్యేలు మదన్ మోహన్, సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, యూసుఫ్ అలీ, కాసుల బాలరాజ్, అరికెల నరసరెడ్డి, ఆకుల లలిత, కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు మనాల మోహన్ రెడ్డి, ఇరవత్రి అనిల్, కేశ వేణు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్‌తో పాటు కాంగ్రెస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు రక్తదానం చేసిన తోటి స్నేహితుడు





**మేడిపల్లి,ఆగస్టు 19 (జనంసాక్షి)**:జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుందారపు ప్రభాకర్ కు ఇటీవల రెండు కిడ్నీలకు ఇన్ఫెక్షన్ వచ్చి అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చేరాడు. డయాలసిస్ చేసే క్రమంలో రక్తం తక్కువగా ఉన్నదని డాక్టర్లు ప్రభాకర్ కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు మండల కేంద్రానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి ద్వారా తన స్నేహితులకు ఫోన్ చేయగా బొంతల శివ అనే వ్యక్తి వచ్చి రక్తదానం చేసాడు. ఆపదలో ఉన్న కుటుంబానికి రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన శివ కు ఏటీఎం హాస్పిటల్ డా: చంద్ర శేఖర్ హాస్పిటల్ సిబ్బంది, ప్రభాకర్ కుటుంబ సభ్యులు స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నపూర్ణ రిజర్వాయర్‌లో 1.529 టీఎంసీల నీరు



**ఇల్లంతకుంట, ఆగస్టు 19 (జనంసాక్షి)**:ఇల్లంతకుంట మండలం అనంతగిరి వద్ద ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో నీటి నిల్వ 1.529 టీఎంసీలకు చేరింది. రిజర్వాయర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 3.50 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సగానికి చేరువలో నీరు నిల్వ ఉంది. రిజర్వాయర్‌లోకి 33 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రస్తుతం ఎలాంటి అవుట్‌ఫ్లో లేదని సమాచారం. ఇటీవల కురిసిన వర్షాలతో రిజర్వాయర్‌లోకి నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో నీటి నిల్వ క్రమంగా పెరుగుతోంది. దీంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

## జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కానిస్టేబుల్‌కు సన్మానం



**బోయినపల్లి ఆగస్టు 18 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళ వారం రోజున ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన బోయినపల్లి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ ఏ. సుధాకర్. ఈ సందర్భంగా బోయినపల్లి ఎస్సై రమాకాంత్ సుధాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పోలీసుశాఖకు మరింత సేవలందించాలని ఎస్సై రమాకాంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల బీమా



**రాయికల్ ఆగస్టు18 జనం సాక్షి:**ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా కేవలం రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల బీమా సౌకర్యం లభించింది. రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి నర్సయ్య గతంలో ప్రమాదంలో మృతి చెందారు. ఆయన పట్టణంలోని యూనియన్ బ్యాంకులో ఈ బీమా పథకాన్ని తీసుకున్నారు.దీంతో పథకం కింద మంజూరైన రూ.2 లక్షల బీమా మొత్తాన్ని మంగళవారం యూనియన్ బ్యాంకు శాఖ మేనేజర్ ఎస్.నరేష్ నర్సయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ,తక్కువ మొత్తంతో బీమా సౌకర్యం పొందే ఇలాంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తలారి తిరుపతి అంత్యక్రియలకు హాజరై

### నివాళులర్పించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 జనం సాక్షి** :నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెంజల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న తలరి తిరుపతి హెడ్ కానిస్టేబుల్ ( ప్రస్తుతం ఆర్మూర్ ఎ.సి.పి కార్యాలయంలో విధులు ) మంగళవారం ఆకస్మికంగా గుండెపోటుకు గురై మృతి చెందారు. ఆయన మృతి పట్ల పోలీస్ శాఖలో విషాదం నెలకొంది.ఈ నేపథ్యంలో తలారి తిరుపతి అంత్యక్రియలు బుధవారం ఆర్మూర్ లో నిర్వహించారు. అంత్యక్రియలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తలారి తిరుపతి పార్థివదేహానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి , వారి బాధను పంచుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఓదార్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.తలారి తిరుపతి మృతి పోలీస్ శాఖకు తీరని లోటని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రెంజల్ ఎస్సై ఎం గంగాధర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకిల్ పాషా మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ



**ముస్తాబాద్ ఆగస్టు 19 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని తాసిల్దార్ ఫారుక్ విలేకరులతో మాట్లాడుతూ 22 గ్రామాలకు సంబంధించిన కొత్తవి ,పాతవి నూతన రేషన్ కార్డులు 16,627 కార్డులు అన్ని గ్రామాలకు పంపించడం జరుగుతుంది. అన్ని గ్రామాలలో గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సహకరించాలని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు

# క్షత్రియ ప్లేస్‌మెంట్ డ్రైవ్ లో 51 విద్యార్థుల ఎంపిక




**ఆర్మూర్,ఆగస్టు 19 (జనంసాక్షి):** ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు.ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు బీటెక్,ఎంబీఏ చివరి సంవత్సరం విద్యార్థులతో పాటు 2026లో పట్టభద్రులైన విద్యార్థులు కలిపి 125 మందికి పైగా హాజరయ్యారు. వివిధ ఉద్యోగ విభాగాలకు నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 51 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను ప్లేస్‌మెయిన్ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ సంస్థ నిర్వహించింది.ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి,కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించడం కళాశాల ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా,సమాచార మార్పిడి నైపుణ్యాలు,సాంకేతిక పరిజ్ఞానం,విశ్లేషణాత్మక ఆలోచనా విధాన ంప్రాయోగిక పరిజ్ఞానం వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులు చదువుకునే దశలోనే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ అభివృద్ధిలో ఉద్యోగ ఎంపిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు తమ విద్యను ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనా అధికారి బి.నరేందర్,కళాశాల శిక్షణ మరియు నియామకాల అధికారి సునీల్ గాటడి,తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ప్రతినిధి రఘు తేజ,ప్లేస్‌మెయిన్ హెచ్‌ఆర్ సొల్యూషన్స్ సంస్థ మానవ వనరుల విభాగం ప్రతినిధులు సాయి లక్ష్మి,నితీష్ రెడ్డి,మెకానికల్ విభాగాధిపతి శ్రీ వేద ప్రకాష్ గారు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ శ్రీ రాజు గారు, అన్ని విభాగాల విభాగాధిపతులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ శృతిన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 జనం సాక్షి** :ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ఫేజ్-2)పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసే దిశగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఒత్తిడి తెచ్చే జేబు సంస్థలుగా మార్చుకుందని ఆరోపించారు. ఈడీ నిర్వహించిన దాడుల్లో 90 శాతానికి పైగా ప్రతిపక్ష పార్టీల నేతలపైనే జరిగాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును రక్షించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు గత రెండున్నర నెలలుగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తున్నారని తెలిపారు. బీఎల్‌ఏల లిస్ట్ 35 వేల సమర్పిస్తే ఎన్నికల సంఘం కేవలం 13 వేల మాత్రమే నమోదు చూపించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు నమోదును తప్పనిసరిగా పరిశీలించుకుని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ జిల్లాలో సుమారు 20 శాతం ఓట్లు తొలగించబడగా, మరో 40 శాతం ఓట్లకు నోటీసులు జారీ చేయడం ఆందోళనకర పరిణామమని పేర్కొన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది అని, ప్రతి ఓటు విలువైనదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎంపీ సురేష్ షెట్కర్, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఆకుల లలిత, యూత్ కాంగ్రెస్ నాయకులు విపుల్ గౌడ్, సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ కు జిల్లా ఇంటర్ విద్యా అధికారి చే ఘన సన్మానం




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 జనం సాక్షి** :80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ కు ఉత్తమ సేవలకు పురస్కారం లభించిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు.బుధవారం ఉదయం బాలికల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ అడ్మిషన్లు, ఫలితాలు, పచ్చదనం, పరిశుభ్రత, కళాశాల పాలన, నిర్వహణ, ఇతర సాంకేతిక, కళాశాల పనుల నిర్వహణలో ఉత్తమ సేవలకు ఈ పురస్కారం లభించిందని అన్నారు.విద్యార్థినిలు మంచి కళాశాల వాతావరణంలో విద్యనభ్యసించడానికి ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజ్ కృషి చేస్తున్నారని అభినందించారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పని తీరు, విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేసారని, దాని ఫలితమే ఈ అవార్డ్ అని ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజ్ అన్నారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పని తీరు వల్లే 80శాతం కు పైగా ఫలితాలను సాధించామని, అలాగే అడ్మిషన్ లను 1400 లకు పైగా వచ్చాయి అని అన్నారు. తన ఆధ్వర్యంలో కళాశాలను ఒక బృందావనంలా తయారు చేయడానికి తమ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు సహకరించడం వల్లే ఈ అవార్డ్ సాధ్యమైందని ప్రిన్సిపాల్ అన్నారు.

# భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి సిపిఐ నాయకులు డిమాండ్



గన్నేరువరం, ఆగస్టు 19 (జనంసాక్షి):గన్నేరువరం మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మండలంలో భూ భారతి (రెవెన్యూ సదస్సు)లో వచ్చిన దరఖాస్తులు అనేకంగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ప్రతి ఒక భూ సమస్య పరిష్కారం చేస్తామని అంటున్న క్షేత్రస్థాయిలో పరిష్కారం కావడం లేదు అన్నారు. మండల రెవెన్యూలో సిబ్బంది కొరత ఉందని గతం లో ప్రజావాణి లో పిర్యాదు చేసినప్పటికి పూర్తి స్థాయిలో సిబ్బంది నీ నియమించడం లేదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూ సమస్యలను త్వర త్వరగా పరిష్కారమయ్యే విధంగా చూడాలని అన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులు ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సమస్యలు త్వరగా పరిష్కరించాలని మండల అధికారులకు సూచనలు చేయాలనీ అన్నారు. మండల కేంద్రంలో భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్నారు అని అన్నారు. పరిష్కరించని యెడల అతి త్వరలో మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ కాంతాల అంజిరెడ్డి.ల్, సిపిఐ మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, పిప్పల కనకయ్య, గన్నేరువరం సిపిఐ మండల సహాయ కార్యదర్శి అంజయ్య, మాదాపూర్ సిపిఐ గ్రామ సహాయ కార్యదర్శి లింగం గణేష్, మండల నాయకులు ఎండీ నయీమ్,కూన కిష్టయ్య, దామ సంపత్, కోర్వి చంద్రయ్య, కొరివి పోచయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేసే యువజన సంఘాల నాయకులకు సిపిఐ పూర్తి సంపూర్ణ మద్దతు ఉంటుంది అన్నారు.

# ధర్మపురి సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన భారతీయ జనతా పార్టీ నాయకులు






ధర్మపురి జగిత్యాల జిల్లా ఆగస్టు19(జనంసాక్షి) : ఈరోజు ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి . ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.మా ఉద్దేశం రాజకీయ విమర్శలు చేయడం కాదు. ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందాలి. పేద, మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు అప్పులు చేసి వెళ్లాల్సిన పరిస్థితి రాకూడదు అనేదే భారతీయ జనతా పార్టీ ధర్మపురి పట్టణ శాఖ డిమాండ్ ప్రభుత్వానికి ధర్మపురి ప్రజల పక్షాన దీక్షా తరపున అడుగుతా ఉన్నాముఖాళీగా ఉన్న వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.ధర్మపురి జుజలో 24x7 అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలి.ప్రజలకు అవసరమైన అన్ని ఉచిత మందులు ఎప్పుడూఅందుబాటులో ఉండేలా తగిన స్టాక్ ఏర్పాటు చేయాలి.ల్యాబొరేటరీ సేవలను బలోపేతం చేసి, అవసరమైన అన్ని ప్రాథమిక వైద్య పరీక్షలు అందుబాటులోకి తేవాలి.పనిచేయని వైద్య పరికరాలను వెంటనే మరమ్మతు చేయాలి లేదా కొత్త పరికరాలు ఏర్పాటు చేయాలి.గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, అత్యవసర రోగులకు ప్రత్యేక ప్రాధాన్యతతో వైద్య సేవలు అందించాలి.మా పోరాటం ఎవరి మీద వ్యక్తిగతంగా కాదుమా పోరాటం ప్రజల ఆరోగ్యం కోసం పేదవాడు ఆసుపత్రికి వచ్చినప్పుడు అతని జేబులో డబ్బు ఎంత ఉందో చూడకూడదు అతనికి అవసరమైన వైద్యం ఎంత త్వరగా అందించగలమో చూడాలి.ధర్మపురి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే "మందులు లేవు, డాక్టర్ లేరు, పరికరాలు పనిచేయడం లేదు, బయటికి వెళ్లండి" అనే పరిస్థితి ఉండకూడదు.ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ప్రజలకు వైద్యం హక్కు ధర్మపురి జుజని బలోపేతం చేయాలి.ఈరోజు మా ఆసుపత్రి సందర్శనలో గుర్తించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ధర్మపురి ప్రజల కోసం, మెరుగైన ప్రభుత్వ వైద్యం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజల తరపున పోరాడుతుంది.ఇట్టి కార్యక్రమంలోధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి తీర్మాందాస్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు పల్లెర్ల సురేందర్, స్తంభంకాడి శ్యామ్, తోట శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు మండలోజీ సూరజ్, ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, బాకీ అనిల్, కార్యదర్శి ఠాగూర్ రాకేష్, ఆనందాస్ నవీన్, పుదరి పవన్, మామిడిపల్లి రంజిత్, కొత్తకొండ రాజు ,నర్సయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ భద్రతపై విద్యాసంస్థలు పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు




ముస్తాబాద్ ఆగస్టు 19 (జనం సాక్షి)జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారి సూచనల మేరకు జిల్లా షీ టీమ్ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీ జింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తోంది.ఈకార్యక్రమంలో భాగంగా షీ టీమ్ బృందం. ముస్తాబాద్ మండలం , పోతుగల్ గ్రామం లోని జెడ్ పి హెచ్ ఎస్, ఎంపీపీ ఎస్ , బంధనకల్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ , ఎంపీపీ ఎస్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవగా హన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని ,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించ కూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి. సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెర్లుమద్ది గ్రామంలో రైతు బజార్‌కు సర్వం సిద్ధం




ముస్తాబాద్ ఆగస్టు 19 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో గ్రామ ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు స్థానిక రైతులకు నేరుగా వినియోగదారులకు తమ ఉత్పత్తులను విక్రయించే అవకాశం కల్పించేందుకు గ్రామంలో కూరగాయల రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. రైతు బజార్ అమ్మకాలకు సిద్ధంగా ఉందని గ్రామ సర్పంచ్ దుర్గమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఇకపై గ్రామంలో కూరగాయలు పండించే రైతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తమ పంటలను నేరుగా ప్రజలకు విక్రయించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో రైతులు తమ కూరగాయలను రైతు బజార్‌లో విక్రయించుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.గ్రామ రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ దుర్గమ్మతో పాటు పాలకవర్గ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. రైతులకు మంచి ధర, ప్రజలకు తాజా కూరగాయలు అందేలా రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

## గన్నేరువరం మండలంలో రోడ్డు నిర్మాణం కోసం యువజన నాయకుల డిమాండ్





గన్నేరువరం, ఆగస్టు 19 (జనంసాక్షి): గన్నేరువరం మండలం గుండ్లపల్లి – పొత్తూరు డబుల్ రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ గన్నేరువరం మండల కేంద్రంలో బుధవారం యువజన నాయకులు కాల్వ నాగరాజు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కల్వర్ట్ పనులకు వెంటనే టెండర్లు పిలిచి, కేవలం మూడు నెలల వ్యవధిలో రోడ్డు పనులను పూర్తి చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. కాగా, మంగళవారం గన్నేరువరంలో జరిగిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణం కోసం తానే అమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. దీనిపై యువజన నాయకులు తీవ్రంగా స్పందిస్తూ... కేవలం దీక్షలంటూ కాలయాపన చేయకుండా నేరుగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, తాము కూడా ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యే వరకు అందరం కలిసికట్టుగా ఉద్యమిద్దామని తేల్చిచెప్పారు. ఈకార్యక్రమంలో తిప్పర్తి ప్రవీణ్,గంట గౌతమ్, తెల్ల సంతోష్, గూడూరి గౌతమ్,నరేష్,రాజు, మునగంటి అంజి,కుర్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై తగ్గేదేలేదు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనంసాక్షి)** వేములవాడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై తగ్గేదేలేదని,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసుపై అనుచిత విమర్శలు చేస్తే సహించేది లేదని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ గత మున్సిపల్ పాలకవర్గం,అక్రమ నిర్మాణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అనుభవంతో ప్రస్తుత పాలకవర్గానికి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తారని భావిస్తే, పాలకవర్గంపై లేనిపోని నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు.ఇటువంటి అసత్య ప్రచారాల వల్ల సదరు నాయకులు ప్రజల ముందు చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో జరిగిన అక్రమ కట్టడాలు, ఇచ్చిన అనుమతుల వివరాలను పూర్తి స్థాయిలో బయటకు తీసి ప్రజల ముందు ఉంచుతామన్నారు.గత కొద్దిరోజులుగా ప్రస్తుత పాలకవర్గంపై 9వ వార్డు కౌన్సిలర్ చేస్తున్న అసత్య ప్రచారాలను అయన ఖండించారు.జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో ఒక నిర్మాణదారునికి మున్సిపాలిటీ నుంచి అనుమతి ఒకచోట ఇస్తే,అతను మరొక చోట నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించారన్నారు. దీనిపై ఫిర్యాదు రాగానే వెంటనే స్పందించి నోటీసులు జారీ చేశామని, అంతేకాకుండా ఈ నెల 3న ఆ నిర్మాణ అనుమతిని కూడా రద్దు చేయడం జరిగిందన్నారు.



కొంతమంది ఈ అనుమతుల రద్దు తమ వల్లే జరిగిందంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఆ ఫిర్యాదుల ఆధారంగానే అధికారులు పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఒక నిర్మాణదారుడు స్థానిక ఎమ్మెల్యే వల్ల తమకు ప్రాణభయం ఉందని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఈ అక్రమ నిర్మాణాల కుట్ర వెనుక ఎవరి హస్తం ఉందో వేములవాడ పట్టణ ప్రజలందరికీ బాగా తెలుసన్నారు.గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో అనేక అక్రమ కట్టడాలు జరిగాయని, ఆ వ్యవహారాలన్నింటినీ త్వరలోనే పూర్తి ఆధారాలతో సహా బయటకు తీస్తామన్నారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో వేములవాడ ప్రజలు లేరని, వారి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉందని విమర్శించారు. వేములవాడ పట్టణాన్ని తమ సొంత కుటుంబంగా భావిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తి సహకారంతో పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు ప్రస్తుత పాలకవర్గంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.తమ పాలకవర్గం ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకమైన పాలనను ప్రజలకు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల జరుగుతున్నాయన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆచారవంతుల సంఘం వద్ద బోర్ మోటార్ కు భూమి పూజ



**రుద్రంగి ఆగస్టు 19 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ఆచారవంతుల సంఘం వద్ద నూతన బోర్ మోటార్ కు భూమి పూజ చేశారు.సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆచారవంతులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం 8 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని,సంఘానికి కరెంట్ ఇప్పించారని,ఇప్పుడు బోర్ మోటార్ కూడా మంజూరు చేశారని తెలిపారు.తమ దీవెనలు ఎల్లప్పుడూ ఎమ్మెల్యేపై ఉంటాయని, ఆయన మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, వార్డు మెంబర్లు శీలం మీనయ్య, ఎర్రం అరవింద్, గంధం మనోజ్, నాయకులు గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం, మనోహర్, కొమిరె శంకర్, పల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల స్ప్రే కార్యక్రమం ప్రారంభం



**మల్లాపూర్, ఆగస్టు19 (జనంసాక్షి)** మండల కేంద్రం లో బుధవారం దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. గ్రామ ప్రజలకు దోమల బెడద నుండి విముక్తి కలిగించే విధంగా డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులు ముష్కరి రమేష్, కొంపెల్లి రాకేష్,అరికుప్పల రాజం,ముత్యాల గంగా రాజం,అల్లె లత– –చంద్రయ్య,ఎనుగంటి నరేష్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రంగి జడ్పీహెచ్ఎస్ లో బాలల హక్కుల పై అవగాహన కార్యక్రమం

**రుద్రంగి, ఆగస్టు 19 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి మర్రిపల్లి చందన పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బడి మానేయకుండా చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వినియోగం తదితర అంశాలపై వివరంగా వివరించారు. అలాగే విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని రోల్ మోడల్ గా ఎదగాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఉంటేనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని సూచించారు.ఈ




కార్యక్రమంలో మండల విద్యాధికారి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, డి సి పి ఓ కవిత, ఎస్ ఓ సతీష్,సర్పంచ్ గండి నారాయణ,రిటైర్డ్ హెచ్ఎం మరిపెల్లి అంతయ్య, మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, ఉపాధ్యాయులు గడప వేణు తోపాటు ఉపాధ్యాయ బృందం బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా విశ్వకర్మ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అరుణ్ తేజ చారి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 జనంసాక్షి** రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్వకర్మ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్గా దూరిశెట్టి అరుణ్ తేజ చారిని నియమించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నోంధ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఈసీ మెంబర్ కానసల అరుణ్ చారి సమక్షంలో ఈ బుధవారం నియామకం చేశారు. రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అరుణ్ తేజ చారి ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సేవలందిస్తున్నారన్నారు.రాజన్న ఆలయ డైరెక్టర్గా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ జనరల్ సెక్రటరీగా ఆపదలో అవసరంఉన్న వారికి రక్తదానం చేసి,కరోనా టైంలో ఆక్సిజన్ అందరికి అందించారన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ,సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా బాధ్యతలు చెప్పట్టిన ఆయనకు విశ్వకర్మ సంఘం నాయకులు,సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే 187వ జయంతి వేడుకలు

**8వ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 19:** ఫోటోగ్రఫీ పితామహుడు శ్రీ లూయిస్ డాగురే 187వ జన్మదినాన్ని పురస్కరించుకొని 8వ కాలనీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు అమ్మ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పతాకాన్ని ఆవిష్కరించారు.ఎస్ఓ టు జీఎం రాముడు చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి లూయిస్ డాగురే చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి, అసోసియేషన్ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని సభ్యులు పేర్కొన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్



అధ్యక్షులు అమ్మ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బిక్షపతి, మధు, కుమార్, రావుఫ్, మోహన్, లక్ష్మణ్, బాపు, సాగర్, సంపత్ తదితరులతో పాటు సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# జర్నలిజం సమాజాన్ని జాగృతం చేసే శక్తివంతమైన వృత్తి




**కరీంనగర్ టౌన్ ఆగస్టు 19 (జనం సాక్షి** )కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో 28వ బ్యాచ్ జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ వీడ్కోలు, సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. రాజయ్య కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ జర్నలిజం నిస్వార్థమైన వృత్తి అని, జర్నలిస్టులు నిబద్ధతతో పనిచేయడంతో పాటు భాషపై పట్టు కలిగి ఉండాలని సూచించారు.ముఖ్య అతిథి, సీనియర్ జర్నలిస్ట్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవత్వంతో పనిచేస్తూ నిరంతరం నైపుణ్యాలను మెరుగ ుపరుచుకునే వారు జర్నలిజం రంగంలో రాణిస్తారని అన్నారు. ఐక్యూఏసీ ఇన్‌చార్జి డా. హర్జ్యోత్ కౌర్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన జర్నలిస్టులు సమాజ, దేశ అభివృద్ధికి దోహద పడతారని పేర్కొన్నారు.తెలుగు విభాగాధ్యక్షులు, కోర్స్ కో–ఆర్డినేటర్ డా. బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో భాషా, రచనా నైపుణ్యాలను పెంపొందించడమే కోర్స్ లక్ష్యమ న్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజ ేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు బూర్ల వేంకట ేశ్వర్లు, డా. డి. ప్రకాష్, డా. పాత అశోక్, డా. పి. చైతన్య, డా. టి. శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పొట్టకొట్టే కుట్రలను సహించేది లేదు



**హుజురాబాద్, ఆగస్టు 19 (జనం సాక్షి)** :ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టుల పొట్టకొట్టేలా అధికార పార్టీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని, కలం కార్మికుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హుజూరాబాద్ పట్టణంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను అడ్డుకుంటూ కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి కోర్టులో కేసు వేసి వేధింపులకు గురిచేయడాన్ని నిరసిస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష శిబిరాన్ని వాసుదేవరెడ్డి సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్ ఆదేశాలు, ప్రభుత్వ జీవోలు, ఆర్డీవో, తహసీల్దార్ల సమక్షంలో నిబంధనల ప్రకారం అన్ని సర్వేలు పూర్తయ్యాకే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను నమ్ముకుని, తలదాచుకోవడానికి గూడు నిర్మించుకోవాలనే ఆశతో రూ. 2 నుంచి 3 లక్షల వరకు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్న జర్నలిస్టులను నేడు అన్యాయంగా కోర్టు కేసుల పేరుతో నట్టేట ముంచడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు 'ప్రజాపాలన' అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి రాగానే నియంతృత్వ పోకడలతో జర్నలిస్టుల గొంతు నొక్కేందుకు సిద్ధపడటం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. రాజకీయ పార్టీల మధ్య ఉండే కక్షలు, నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం కలం కార్మికుల హక్కులను బలిచేయాలని చూస్తే సహించేది లేదని తేల్చిచెప్పారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేవలం పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే బాధ్యత తీరిపోదని, జర్నలిస్టుల సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బాధ్యతాయుతంగా అండగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మయ్య,సీపీఎం నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పిఆర్సిని వెంటనే ప్రకటించాలి లేనిచో ఆందోళనను ఉధృతం చేస్తాం




**కోరుట్ల ఆగస్టు 19 (జనం సాక్షి )** పిఆర్సినీ వెంటనే ప్రకటించ డం తో పాటు బాకీ ఉన్న ఆరు డిఎలను వెంటనే విడుదల విడుదల చేయాని ఎడల ఆందోళనను ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి బుధవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో నిర్వ హించిన పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో మధ్యాహ్న బోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు .ఉపాధ్యాయ, విద్యార్థి సమస్యలతో పాటు, జీ వో నంబరు ఇరవై ఐదును సవరించాలని డిమాండ్ చేశారు.నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, సర్వశిక్షా ఉపాధ్యాయులను, ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలన్నారు. పిఆర్సి ప్రకటించని యెడల రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పెద్ద ఎత్తులో మహాధర్నా నిర్వహించి, అసెంబ్లీనీ ముట్టడిస్తామని హెచ్చించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు తిరుకోవెల శ్యామ్ సుందర్,నునవత్ రాజు, గంగుల రణధీర్, గట్ల సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ గంగాధర్,పరంకుషం వెంకట ప్రసాద్, గడ్డల శ్రీధర్, అంకం దామోదర్, సిరిపోరం రాజేష్ ,కల్వకోట వెంకట స్వర్ణలత,మాసం చిరంజీవి, రావికంటి పవన్, జీవన్ రెడ్డి,మామిడిపల్లి రాధ, ఆశా రాణి, సుష్మా లత ,స్రవంతి అశ్విని,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పనులు ప్రారంభం



**సదాశివనగర్ ఆగస్టు 19 (జనంసాక్షి)** ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు వేసి పనులు ప్రారంభించారు. సదాశివనగర్ మండల పరిధిలోని ఉత్తునూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు సుశీల, భాగ్య, సాయవ్వ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పరచి నిర్మాణ విధానాన్ని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందన్నారు.ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గౌడ్, గ్రామస్థులు ఉన్నారు.

## ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ హానర్ పొందిన లుక్క గంగాధర్ ను సన్మానించిన బండి సంజయ్



**కమ్మర్పల్లి ఆగస్టు 19(జనంసాక్షి)** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో బుధవారం రోజున కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కమ్మర్పల్లి ప్రముఖ ఫోటోగ్రాఫర్ అంతర్జాతీయ హానర్ పొందిన లుక్క గంగాధర్ ను శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కళ క్షణికమైన క్షణాలను బంధించి రాబోయే తరాలకు అందించే ఒక గొప్ప సాధనమని పేర్కొన్నారు. ఈరోజు ఫోటోగ్రఫీ రంగం ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ వృత్తిగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఫోటోగ్రాఫర్ సొల్లు అజయ్ వర్మ తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి సలహాదారుడు కేదార్ రెడ్డి సాన అశోక్,రమేష్,ఫోకస్ శ్రీను,చరిత కుమార్ శంకరాచారి మరియు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## కమ్మర్పల్లి లో ఘనంగా ఫోటొగ్రాఫి డే



**కమ్మర్పల్లి ఆగస్టు 19(జనంసాక్షి)** మండల కేంద్రంలో బుధవారం రోజున 183వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కమ్మర్ పల్లి మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వంగరి రవీందర్ ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ప్రతి ఒక్కరి చేతిలో కెమెరా అందుబాటులోకి వచ్చింది ప్రతి సన్నివేశాన్ని సమయస్ఫూర్తితో కెమెరాలో బంధించడం ప్రకృతి అందాలను సామాజిక పరిణామాలను చారిత్రక ఘట్టాలను పదిల పరచడంలో ఫోటోగ్రఫీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నిన్నటి జ్ఞాపకాలను నేటి వాస్తవాలను ప్రపంచానికి చూపే గొప్ప కళా ఫోటోగ్రఫీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పవన్,కార్యదర్శి సంపత్ కోశాధికారి నర్సయ్య, క్రాంతి, శ్రీకాంత్,ఆమిర్, అజయ్,గౌతమ్,ముత్తు, సుమంజన్,సమీర్,ఉబెదు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో 30 క్వింటళ్ల అక్రమ పిడిఎస్ బియ్యం సీజ్



**వేములవాడ రూరల్, ఆగస్టు 19 (జనంసాక్షి):**పట్టెంల గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటళ్ల పిడిఎస్ బియ్యాన్ని బుధవారం పట్టుకున్నట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. గ్రామంలోని ఒక గుడిసెలో నిల్వ చేసిన 20 క్వింటళ్లు, రెండు ఆటోల్లో తరలిస్తున్న మరో 10 క్వింటళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు బియ్యం కొని నల్గొండకు తరలిస్తున్న వానరసి శ్రీనివాస్, మోతె భాను ప్రసాద్, గుంట ఎల్లయ్యలపై కేసు నమోదు చేసి, రెండు ఆటోలను సీజ్ చేశారు.సమర్థవంతంగా వ్యవహరించి బియ్యాన్ని పట్టుకున్న ఎస్ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ దేవరాజు, సిబ్బందిని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ అభినందించారు.

## వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలి



**రామగిరి జనం సాక్షి 19** :వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలని రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ జె.వెంకటరమణ అన్నారు. ఆయన బుధవారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు.నూతనంగా రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాణ్యత విభాగం జి.ఎం మాట్లాడుతూ బొగ్గు నాణ్యతలో ఆర్జీ్3 ఏరియా ముందంజలో ఉందని, ముస్ముందు ఇలాగే కొనసాగిస్తూ, వినియోగదారునికి నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం వారు ఏరియా లోని ఓ.సి.పి-1 ఉపరితల గనిని సందర్శించారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు బి.టి.మురళీకృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, ఆసిఫ్ యాసిన్, అఫ్సర్ పాషా, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, రవి చరణ్, మనోజ్ ఇతర అధికారులు ఉన్నారు.

## ఫోక్ సాంగ్ లో నటిస్తున్న ఇద్దరు వ్యవహారం కలకలం రేపింది

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (జనంసాక్షి)ప్రముఖ ఫోక్ సాంగ్‌లో నటిస్తున్న ఇద్దరి వ్యవహారం వేములవాడలో కలకలం రేపింది.శివసాయి,మాధురి రాథోడ్‌లు పట్టణంలోని రెడ్డి భవన్‌లో ఒకే గదిలో ఉన్న సమయంలో మంగళవారము రాత్రి ఆయన భార్య శరణ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించింది.ఇటీవల విడుదలై ప్రాచుర్యం పొందిన బాసింగా బాసింగా బలాలే... ప్రమీల ఓ ప్రమీల పాటల్లో నటించిన వీరిద్దరూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న శరణ్య బుధవారం మీడియాతో మాట్లాడుతూ తన భర్తకు మాధురి రాథోడ్ గత కొంతకాలంగా మెసేజ్‌లు పంపుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.ఏడు సంవత్సరాలుగా తన భర్తతో అన్యోన్యంగా కలిసి ఉంటున్నామని,ఈ వ్యవహారంతో తాను తీవ్రంగా కలత చెందినని,ఇద్దరినీ ఒకే గదిలో పట్టుకున్న సమయంలో తన భర్త తనను క్షమించి, వేడుకున్నట్లు తాను తెలిపారు.

# వీణవంక లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**వీణవంక ఆగస్టు19(జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రపంచ187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవన్ని ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ కు ముఖ్యఅతిథిగా ఏఎస్ఐ వెంకటరెడ్డి,ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షుడు మోహన్ ఆధ్వర్యంలోఘనంగా ప్రపంచ ఫోటో గ్రాఫర్ల దినోత్సవం నిర్వహించారు. ఫోటో గ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల ఫోటో గ్రాఫర్స్ మాట్లాడుతూ ఒక ఫోటో క్లిక్ ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే అద్భుతమైన శక్తి ఒక ఫోటో గ్రాఫర్ కి ఉంది అని అన్నారు.ప్రతిక్షణానికి మన కళ్ళ ఎదుట చెదరని జ్ఞాపకంగా నిలిపి ఉంచేది ఫోటో మాత్రమే కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రకు సజీవ సాక్ష్యం చిత్రమే ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు




మోహన్,గౌరవ అధ్యక్షులు ఏల కుమారస్వామి,ఉపాధ్యక్షులు బాలసాని దేవరాజ్,కార్యదర్శి గాజుల ప్రవీణ్,కుటుంబ భరోసా ఇంచార్జ్ కర్రె నాని యాదవ్,జిల్లా ఫోటోగ్రఫీ కమిటీ ఉపాధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సంఘం సునీల్, ఫోటోగ్రాఫర్లు గంజి భాస్కర్,కంకల సంతోష్,శ్యామ్,సందీప్,శ్రీనివాస్రాయి,షఫీ,సుమన్,పవన్,చందు, అభిలాష్,సాగర్ సాయి,రంజిత్ శ్రీకాంత్,విశ్వనాథ్,సంతాజి,మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

# గోమాతను జాతీయ మాతగా గుర్తించాలి

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 19, ( జనం సాక్షి)**గోమాతను జాతీయ మాతగా గుర్తించాలని కోరుతూ, ప్రజల్లో దేశభక్తి, గోసంరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో నమో మిషన్ వందే గోమాతరం సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో గోసమేత తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో జరిగిన కార్యక్రమానికి కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గంగుల కమలాకర్ గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 200 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాతో ర్యాలీని ప్రారంభించారు. తెలంగాణ చౌక్ నుంచి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీ తిరిగి తెలంగాణ చౌక్‌కు చేరుకుని ముగిసింది. సుమారు 600 మంది విద్యార్థులు, యువతీ యువకులు, గోమాత ట్రస్ట్ సభ్యులు, నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని గోమాతను




జాతీయ మాతగా గుర్తించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీ నగరవాసులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో నమో మిషన్ వందే గోమాతరం వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య మధ్వరాజ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు జూపెల్లి ధీరజ్, కో-ఫౌండర్లు వేణు, దీపక్, అదిశేషు, నవీన్, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గోమాత ట్రస్ట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో వైభవంగా అర్ధమండప పూజలు

**చిగురుమామిడి ఆగస్టు 19 (జనంసాక్షి):**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో ఇటీవల ప్రతిష్ఠించిన శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలో బుధవారం అర్ధమండప ప్రత్యేక పూజలు,హోమం పూజా కార్యక్రమాలను అర్చకులు ఆకవరం శివ ప్రసాద్ అర్చక బృందం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విశేష పూజల్లో మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా హోమ పూజలు, అర్ధమండప ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు .మంగళ హారతులతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం నాయకులు,ప్రతినిధులు ముఖ్య అతిథులు గా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అభివృద్ధి,అర్ధమండప నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్నార ు.అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ



మండల ప్రజలంతా ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ,గ్రామంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్,సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,మాజీ పెద్దమనిషి పొన్నం వెంకట రాజయ్య,కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్,జెట్టి సమ్మయ్య, బొల్లి రాములు,మల్లం సదానందం



,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశురాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్, పెసరి శ్రీనివాస్,మల్లం సతీష్ కుమార్,మల్లం కుమారస్వామి ,బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి,చెరుకు రమేష్, పొగాకుల తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫోటో(గ్రాఫర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు




**చొప్పదండి ,ఆగస్టు 19 (జనం సాక్షి):** ప్రపంచ ఫోటో(గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్ప దండి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వల్లాల జగన్ ఆధ్వర్యంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అద్యక్షులు బొడిగె అజయ్, ఉపాధ్య క్షులు నెల్లి శేఖర్,ప్రధాన కార్యదర్శి అనుమల్ల మహేష్, కోశాదికారి సింహాచలం కన్నా సభ్యులను ఘనంగా సన్మానం చేశారు కార్యక్రమానికి హాజరైన లయన్స్ క్లబ్ సభ్యులు సెక్రటరీ దూస రాము, డిస్ట్రిక్ట్ క్యాబినేట్ ట్రెజరర్ కొల్లూరి ఆనందం డిస్ట్రిక్ట్ క్యాబినేట్ సెక్రటరీ వల్లాల కృష్ణహరి మాట్లాడుతూ ఫోటో(గ్రఫీ రంగంలో ఎందరో యువకులు జీవనం సాగిస్తున్నారని పెరుగుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోలు తీస్తూ చిరస్థాయి జ్ఞాపకాలుగా తీస్తున్న చిత్రాలు ఎంతో మధుర జ్ఞాపకాలను మిగులుస్తున్నాయని పేర్కొన్నారు ఫోటో(గ్రఫీ రంగంలో వారు చేస్తున్న సేవలు గుర్తింపుగా సన్మానించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ సభ్యులు పాస్ట్ ప్రెసిడెంట్ తొడుపునూరి సత్యానారాయణ, డిస్ట్రిక్ట్ మైక్రో మెంబర్స్ మహేశుని మల్లేశం, కొల్లూరి జితేందర్, పాస్ట్గ్జ చింతల రవి, ఫోటో అసోసాయేషన్ సభ్యులు వడ్లూరి శశి సిరిపురం శ్రీనివాస్,సామల కిషోర్, బొడిగె వెంకటేష్, సుధాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ప్రిన్సిపాల్ ను ప్రశంసించిన సీసీఈ జాయింట్ డైరెక్టర్స్



**మెట్ పల్లి, ఆగస్టు 19( జనం సాక్షి )**జగిత్యాల జిల్లా స్థాయిలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య,ఉత్తమ సేవలందించినందుకు గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ లు ప్రొఫెసర్ డి ఎస్ ఆర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ పీ. బాల భాస్కర్ లు ప్రిన్సిపాల్ ను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలలో సమయ పాలన పాటించటం, సిబ్బంది సహకారంతో అడ్మిషన్స్ కోసం వివిధ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించుట, విద్యార్థులతో పాటు సిబ్బంది సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలుకు ప్రాముఖ్యత,ఉన్నతాధికారులకు ఉత్తర,ప్రత్యుత్తరాల ద్వారా సమాచారం అందించటం వంటి అన్ని అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతోనే తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని పేర్కొంటూ, సీసీఈ జాయింట్ డైరెక్టర్ లు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం స్వీట్ లను పంపిణీ చేశారు. కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు చేసిన సమష్టి కృషి వల్లనే తనకు ప్రశంసా పత్రం లభించిందని గుర్తు చేస్తూ, అందుకు వారందరికీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా సహాయ,సహకారాలు ఎల్లవేళలా అందించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరిక



**చిగురుమామిడి ఆగస్టు 19 (జనంసాక్షి):**రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో చిగురుమామిడి గ్రామ సర్పంచ్ అకవరం భవాని శివప్రసాద్ దంపతులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సర్పంచ్ దంపతులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్దె లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నానని,కాంగ్రెస్ పార్టీలో చేరితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సర్పంచ్ దంపతులను వారు అభినందించారు.సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి,గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వివరించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ దంపతులకు కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు ఘన స్వాగతం పలికారు.బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి,స్వీట్లనుకాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్,డిసిసి ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజు కుమార్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,మండల మహిళ అధ్యక్షురాలు పోలు స్వప్న,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,బీసీ సెల్ మండల అధ్యక్షులు పొన్నం సంపత్,సోషల్ మీడియా మండల్ కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,రెడ్డి ఐక్య వేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోటు మల్లారెడ్డి,మండల సీనియర్ నాయకులు గుళ్ళ రాజు,దోమ శ్రీనివాస్ రెడ్డి,దోమ తిరుపతిరెడ్డి,బుర్ర శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షులు



వంగ కనుకయ్య,ముద్రవేణి కుమార్,పోతర్ల శివంజనేయులు,సత్య నారాయణ రెడ్డి,కక్కేర్ల సంపత్,సిరవేని సంపత్,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జలసిరి కార్యక్రమంలో భాగంగా పంట కుంటల పనులకు భూమి పూజ



**మల్లాపూర్ ఆగస్టు19 (జనం సాక్షి)** జలసిరి కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద గుండంపల్లి గ్రామంలో బుధవారం జిల్లా విజిలెన్స్ అధికారి, ఎండి వాకిల్, ఎంపీడీవో అల్వాల శ్రీకాంత్ లు పంట కుంటలు (ఫామ్ పాండ్స్)నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.పంట కుంటల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని భూగర్భ జలాల పెంపుదలతో పాటు రైతులకు సాగునీటి లభ్యత మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య , ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య , ఏపీఓసతీష్ , ఏపీఎం విమోచన , పంచాయతీ కార్యదర్శి కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ , సీసీ సంతోష్ , వివో ఏ నవ భారతి లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ దాతను అభినందించిన ఎంపీడీవో



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 19 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత సంజీవ్ కుమార్ సహృదయంతో ప్లేట్లు అందించడం సంతోషంగా ఉందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం ఉంటుంది సర్పంచ్

**రుద్రంగి ఆగస్టు 19 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నీలగండి ఆంజనేయ స్వామి ఆలయం చుట్టూ పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడంతో గైదిగుట్ట గ్రామ సర్పంచ్ దేగావత్ కిషన్ బుధవారం పంచాయతీ సిబ్బందితో కలిసి గడ్డి మందు పిచికారి చేయించారు.వర్షాకాలం కారణంగా ఆలయ పరిసరాల్లో, ఆలయానికి వెళ్లే దారి పొడవునా పిచ్చి మొక్కలు, పొదలు విపరీతంగా పెరిగి భక్తులు నడవడానికి ఇబ్బందిగా మారింది. దీంతో భక్తుల ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ కిషన్ స్వయంగా పర్యవేక్షిస్తూ పంచాయతీ కార్మికులతో ఆలయం చుట్టూ ఉన్న ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలపై గడ్డి మందు పిచికారి చేయించి శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేగావత్ కిషన్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ నీలగండి అభయాంజనేయ స్వామి ఆలయం కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధికెక్కిందన్నారు. ప్రతి మంగళ, శనివారాల్లోనే కాకుండా కార్తీక మాసంలో ఈ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకే ఈ చర్యలు చేపట్టామని, రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కూడా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సన్మానం




**పెద్ద కొడప్గల్ ఆగస్టు 19 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ రాజశేఖర్‌ను డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రాన్ని పొందినందుకు తహశీల్దార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రియాజుద్దీన్, అతీక్ పాషా, అఫ్రోజ్, అంజిరాం, బాల్రాజ్, సాయిలు, హన్మండ్లు, తదితరులు ఉన్నారు.

## నాగారంలో రేపటి నుంచి భూభారతి రీ సర్వే



**ఆగస్ట్ 19, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్ అధ్యక్షతన భూభారతి - రీ సర్వే కార్యక్రమం పై ప్రజలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 21 నుంచి నాగారం గ్రామంలో భూభారతి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని పెద్దపల్లి ఏడి సోమేశ్వర్, తహసిల్దార్ వాసంతి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ స్రవంతి, జీపీఓ జ్యోతి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు అధికారులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు. భూభారతి రి సర్వేలో భాగంగా నాగారం గ్రామంలోని గ్రామ కంఠభూమి, చెరువు శిఖం భూములు, రోడ్డు డ్రైనేజీ భూములు, ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూములు, మొత్తం అన్ని భూములు సర్వే చేయడం జరుగుతుందని వారు తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, జిపిఓ జ్యోతి, ఉప సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు, అధికారులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**సదాశివనగర్ ఆగస్టు19 (జనంసాక్షి)** సదాశివనగర్ మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాయా చిత్ర సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం లక్ష్య గ్రాండ్ లో ఫోటోగ్రాఫర్లను శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, అధ్యక్షులు ఎండి సమీర్, గ్రామ సర్పంచ్ వంకాయల రవి, సదాశివానగర్ మండల అధ్యక్షులు డి. రాజు, గౌరవ అధ్యక్షులు ఆశన్న, ప్రధాన కార్యదర్శి క్రాంతి, కోశాధికారి ఉమా శేఖర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, కోశాధికారి బద్దంరాజు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, ఇంచెర్జ్ శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నరు.

## అభివృద్ధిలో కరీంనగర్ ను రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని అధికారులను కోరిన కేంద్ర మంత్రి



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి) :** కేంద్రం మంజూరు చేసిన రూ.840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) నిధులతో కరీంనగర్ రూపు రేఖలు మార్చి అభివృద్ధిలో నగరాన్ని రాష్ట్రంలోనే రోల్ మెడల్ గా నిలపాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అందులో భాగంగా బుధవారం రోజు మధ్యాహ్నం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎస్ఈ సంపత్ రావు, డీఈ దేవేందర్ రెడ్డి తదితరులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. యూసీఎఫ్ పనులకు సంబంధించి రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయా ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. రూ.630 కోట్లతో కరీంనగర్ లో 40 పీట్లు అంతకంటే ఎక్కువ మోడల్ రోడ్లను 50 కి.మీల మేరకు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. దీంతోపాటు జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, గీతాభవన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను, కరీంనగర్ బస్ స్టేషన్ వద్ద స్కై వాక్ (హైదరాబాద్ ఉప్పల్ తరహాలో) ను నిర్మించేందుకు డిజైన్లు రూపొందించినట్లు తెలిపారు. అట్లాగే నగరంలోని ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి వాటిని సుందరంగా అభివృద్ధి చేస్తామన్నారు. దీంతోపాటు 130 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు .నగరంలో చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు చేరి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున నగరంలో వర్షపు నీటిని తరలించేందుకు మొత్తం 80 కిలోమీటర్ల పొడవునా డ్రైనేజీ కాలువలను నిర్మించి అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. కరీంనగర్ లో ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ అంశం శాశ్వత పరిష్కారం కోసం రూపొందించిన ప్రతిపాదనల వివరాలను సైతం కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూసీఎఫ్ నిధుల్లో భాగంగా రూ.80 కోట్లతో డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ప్రతిపాదనలు అమోదం పొందిన వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి యూసీఎఫ్ నిధులతో ఆయా అభివృద్ధి పనులను చేపట్టాలని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ రూపురేఖలు మారిపోతాయని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. అభివృద్ధిలో కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను కోరారు.

## జాతీయ యోగా పోటీల్లో కరీంనగర్ క్రీడాకారులు విజేతలుగా నిలవాలి



**క్షరెనగర్ టౌన్, ఆగస్టు 19, ( జనం సాక్షి)**కరీంనగర్‌లో జిల్లా స్థాయి యోగా పోటీలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన పోటీలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ యోగాకు పుట్టినిల్లు అయిన భారతదేశం నుంచి కరీంనగర్ జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పెద్ద సంఖ్యలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. చిన్న వయసు నుంచే యోగా సాధన చేస్తే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఇంట్లో యోగా సాధనకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి యోగా పోటీల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు యోగాలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. సిద్ధారెడ్డి, ప్రణీత, యమున తదితరులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రతి క్రీడాకారుడు స్వర్ణ పతకమే లక్ష్యంగా సాధన చేయాలని సూచించారు. అసోసియేషన్ చైర్మన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా కరీంనగర్ జిల్లా రాష్ట్రస్థాయిలో ఛాంపియన్‌గా నిలుస్తుండటం అభినందనీయమన్నారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అసోసియేషన్ కృషి చేస్తోందన్నారు. క్రీడాకారులు ప్రదర్శించిన యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీవైఎస్ఓ వి. శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్, మాజీ కార్పొరేటర్లు చల్లా హరిశంకర్, ఎడ్ల అశోక్, మైఖేల్ శ్రీనివాస్, జిల్లా యోగా అసోసియేష కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థిని పూర్వవిద్యార్థిని




**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 19 (జనం సాక్షి)**సిరిసిల్లలోని గీతా నగర్ జెడ్ పి ఎస్ హెచ్ ఎస్ పాఠశాలలో 1986-87 లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని పారిపెల్లి సునీత నేడు అమెరికాలో ప్రొఫెసర్‌గా, వైద్యురాలిగా ఉన్నత స్థాయికి ఎదిగి, తాను చదువుకున్న పాఠశాలను సందర్శించి నేటి విద్యార్థినులకు రోల్ మోడల్‌గా నిలిచారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పారిపెల్లి సునీతను పాఠశాల రోల్ మోడల్‌గా పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆమె తన విద్యార్థి జీవితంలోని అనుభవాలను నేటి విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణతో చదువుతూ, మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని, సమాజానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. తాను చదువుకున్న పాఠశాలకు తిరిగి వచ్చి నేటి విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల తరఫున పారిపెల్లి సునీతను మెమొంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి చదువుకున్న పాఠశాలకు తిరిగి రావడం అభినందనీయమని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లోకినిశారద, వసంత, తిరుపతి ,ఎలగొండ రవి, భూపాల్ రెడ్డి, రవిబాబు, అంబటి రమేష్, సురేష్, విమోచన,రేణుక, అర్చన మంజుల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# దేశ ఇంధన భద్రతకు బొగ్గు పునరుత్పాదక విద్యుత్ కు కూడా సింగరేణి కృషి




**గోదావరిఖని, జనంసాక్షి :**రాష్ట్ర దేశ ఇంధన భద్రతకు సింగరేణి సంస్థ తగినంత బొగ్గును అందించడంతో పాటు పునరుత్పాతక విద్యుత్తు రంగంలో కూడా తన వంతు కృషి చేస్తుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. హైదరాబాద్ లో జరుగుతున్న ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్ పో కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన భారత ఇంధన భద్రత విద్యుత్ ఉత్పత్తి అనే గోష్టిలో ఆయన పాల్గొన్నారు.ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దశాబ్దాల కాలంగా దేశ ఇంధన అవసరాలకు తనవంతుగా బొగ్గు అందిస్తూ వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడానికి రాష్ట్ర జెన్ కో మరియు ట్రాన్స్ కో కలిసి సమష్టిగా కృషి చేస్తుందన్నారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ మరియు క్రిటికల్ మినరల్ రంగంలోకి కూడా ప్రవేశించిందని, అయినప్పటికీ దేశంలో బొగ్గు ఆధారిత విద్యుత్తు ఉత్పత్తికి మరో నాలుగు దశాబ్దాల పాటు డిమాండ్ ఉండే అవకాశం ఉందన్నారు. కనుక సింగరేణి సంస్థ రానున్న కాలంలో బొగ్గు ఉత్పత్తి పెంచడానికి కృషి చేస్తుందని అలాగే పునరుత్పాతక ఇంధన రంగంలో కూడా తన వంతు బాధ్యత నిర్వహిస్తుందని తెలిపారు.ఈ చర్చ గోష్టికి ప్రొఫెసర్ పవన్ కుమార్ పరనంది సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ ఎనర్జీ సమ్మిట్ కు తెలంగాణ ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ హాజరుకాగా ప్యానెల్ డిస్కషన్ లో సింగరేణి ఛైర్మన్ తో పాటు తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ సీఎండీ డాక్టర్ ఎస్. హరీష్, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ సీఎండీ దేవేంద్ర శృంగి, ఎన్టీపీసీ సౌత్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ శర్మ, గ్రిడ్ కో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యప్రియ రథ్, ఒడిశా పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ కేదార్ రంజన్ పాండు, ఛత్తీస్ ఘడ్ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్ ఎండీ సంజీవ్ కుమార్ కటియార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదోడి సొంతింటి కల సాకారం



**చిగురుమామిడి ఆగస్టు 19 (జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే పేద ప్రజల సొంతింటి కల సాకారమవుతోందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో చట్ల మానస మధు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు హాజర య్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సమేతంగా రిబ్బన్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొని యాడారు .గత బిఆర్ఎస్ పాలకులు డబల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేస్తే, రేవంత్ రెడ్డి మాత్రం పేదవాడి సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రతిష్టాత్మ కంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నార ని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ గూడు కల్పించాలనేది ముఖ్యమంత్రి సంకల్పమని ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని తెస్తున్నాయని పేర్కొన్నారు.మండలంలో ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని తిరుపతి రెడ్డి భరోసా ఇచ్చారు.రాజకీయాలకు అతీతంగా ,పారదర్శకంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా,నిరుపేదల ముఖాల్లో ఆనందం చూసే వరకు ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి,వార్డు సభ్యుడు బడుకోలు దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యురాలు సుకోసి పద్మసమ్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు మాచమల్ల రమణయ్య,ప్రధానకార్యదర్శి మడమడకల రాజిరెడ ్డి,జిల్లెల రమేష్,కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి ఆదర్శ్,బద్దిపడిగే మల్లికార్జున్ రెడ్డి,మాచమల్ల కిషోర్,కర్వేద ఈశ్వర్ రెడ్డి,మామిడి శీను,మామిడి చంద్రమొగిలి,కొలిపాకశీను,పార్టీనాయకులు,కార్యక ర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీణవంక లో మల్లికార్జున నూతన బ్రేకరిని ప్రారంభించిన హుజురాబాద్ ఎమ్మెల్యే



**వీణవంక ఆగస్టు19( జనం సాక్షి)**వీణవంక మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లికార్జున బేకరీని బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బ్రేకరీ ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కు,గ్రామ పాలకవర్గాన్ని బ్రేకరీ యజమాని బొడ్డుపెల్లి శివకుమార్ వారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం మల్లికార్జున బేకరీ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలో బేడ,బుడగ,జంగాల కాలనీలో జరుగుతున్న పోచమ్మ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన- రాజేంద్ర ప్రసాద్,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్,మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్,పాలకవర్గ సభ్యులు,నీల శ్రీకాంత్,గెల్లు కుమార్, కొమురయ్య,సజ్జు,బిఆర్ఎస్ నాయకులు ఎండి యాసిన్,మధు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,బేడ బుడగ,జంగాల కులస్తులు,మహిళలు తదితరుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాంకేతిక విద్య ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం




**కరీంనగర్ టౌన్, ఆగస్టు 19, ( జనం సాక్షి)** ప్రభుత్వ పాలిటెక్నిక్ డిప్లమా, ఐటీఐ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ లేదా శక్తి ఫ్రేమ్‌వర్క్ కింద విలీనం చేసే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ డిమాండ్ చేశారు.ఈ మేరకు కరీంనగర్ నగర పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో ఎల్ఎండీ డ్యామ్ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం.97 ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు లోకిని రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అంగడి దేవేందర్, జిల్లా నాయకులు పోడిశెట్టి అశోక్, కలవల వెంకటేష్, బొంకరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**బోధన్, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఫోటోగ్రాఫర్లు, ఫోటో స్టూడియోలు, వీడియో ప్రతినిధులు మరియు ఫోటోగ్రఫీ ప్రియులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి సీనియర్లను ఘనంగా సన్మానించారు.. అలాగే చింతకుంట వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరిగింది.“ఒక మంచి ఫోటో కేవలం ఒక దృశ్యాన్ని చూపించదు… ఒక జ్ఞాపకాన్ని, ఒక భావాన్ని, ఒక కథను శాశ్వతంగా నిలుపుతుంది.కెమెరా ద్వారా క్షణాలను అందమైన జ్ఞాపకాలుగా మలుస్తున్న ప్రతి ఫోటోగ్రాఫర్‌కు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మురళి కటికల, ఉప అధ్యక్షులు శంకు గణేష్, సెక్రెటరీ అనీల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎర్ర శ్రీకాంత్,మల్లెపూల భాస్కర్,క్యాషియర్ కె. ఉమాకాంత్, ఎ. మధు. గౌరవ అధ్యక్షులు జి.అనీల్ గౌడ్, బి.ప్రభాకర్, కె.అశోక్, ఎ.పాండు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 జనం సాక్షి:** నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి డి.అనసూయ సీతక్కను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. వారితో కొద్దిసేపు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆరీ తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును సాదరంగా ఆహ్వానించిన జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్

కమాన్‌పూర్, ఆగస్టు 19, (జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో రూ.164.44 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కమాన్‌పూర్ ఎక్స్‌రోడ్ వద్ద పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు,కమాన్‌పూర్ మాజీ ఎంపీటీసీ పిల్లి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.





## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ఆగస్టు 19 (జనంసాక్షి): జమ్మికుంట పట్టణం లోని డిఎంఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డితో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దీలీప్).ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా జమ్మికుంట ఫోటోగ్రాఫర్స్ కి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూనని అలాగే ఒక్క ఫోటో వెయ్యి జ్ఞాపకాలను,ఎన్నో భావోద్వేగాలను మన కళ్లముందు నిలుపు తుందని,కాలం గడిచిన మధుర జ్ఞాపకాలను పదిలంగా భద్రపరిచే అద్భుతమైన కళే ఫోటోగ్రఫీ అని,ప్రపంచాన్ని కొత్త కోణంలో చూపించేది ఫోటోగ్రాఫర్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దీలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, ఫోటోగ్రాఫర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్, జమ్మికుంట అధ్యక్షులు ముస్తఫా,శివకుమార్ నాగరాజు,అనిల్ కుమార్,బిట్ల తిరుపతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ,ఆగస్టు 19 (జనంసాక్షి): చొప్పదండి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి , రాష్ట్ర ఫోటోగ్రఫీ జెండాను మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత -శ్రీనివాస్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ లు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక బటన్ నొక్కితే వచ్చేది కాదని ఫోటోగ్రఫీ అనేది తరతరాలు నిలిచిపోయే చిరకాల జ్ఞాపకం అని పేర్కొన్నారు . కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెనుమండ్ల మానస- గంగయ్య, కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డి, కౌన్సిలర్ ఒలగొత్తుల సురేష్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నెల శేఖర్, ప్రధాన కార్యదర్శి అనుమల మహేష్ ,కోశాధికారి సింహాచలం కన్నా, ప్రచార కార్యదర్శి మాచర్ల శశి సభ్యులు బొడిగె వెంకటేష్ సి,రిపురం శ్రీనివాస్, సామల కిషోర్ ,పెద్దెల్లి శ్యామ్ ,సామల సుధాకర్ మునిగాల వంశీ, ప్రవీణ్ కుమార్ గజ్జల రమేష్ శేఖర్ ,నాయకులు ముద్దం తిరుపతి, కొత్తూరు మహేష్ ,వడ్లూరి శ్యాం,మనోహర్, వడ్లూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌జీ-2 ఏరియాలో మహిళా ఫ్యాకల్టీల నుంచి దరఖాస్తుల స్వీకరణ

యైటింక్లైన్ కాలనీ(జనంసాక్షి): ఆర్‌జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్న ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం, టైలరింగ్, కంప్యూటర్ తదితర శిక్షణ తరగతుల్లో బోధించేందుకు తాత్కాలిక ప్రాతిపదికన అనుభవజ్ఞు లైన మహిళా ఫ్యాకల్టీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.తగిన అర్హతలు, అనుభవం, ఆసక్తి ఉన్న మహిళలు తమ బయోడేటా, ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో 2026 ఆగస్టు 27లోపు ఆర్‌జీ-2 జనరల్ మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికార ప్రతినిధి, పర్సనల్ డిపార్ట్‌మెంట్ ( శ్రీ ఎన్. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.



## ఈనెల 22న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

సిరికొండ ఆగస్టు 19(జనంసాక్షి) నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల బాలుర పాఠశాల, కళాశాలలో ఖాళీల భర్తీకి ఈ నెల 22న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ఒఖం తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నక్క రాజేందర్ తెలిపారు.5 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మొత్తం 400 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వీటిలో బాలికలకు 160 సీట్లు, బాలురకు 240 సీట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.సమయం: ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు బాలికలకు: 'కంజర' గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు నిర్వహిస్తారు. బాలురకు: 'ఆర్మూర్' గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు నిర్వహిస్తారు.అర్హులైన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, నిర్ణీత సమయంలోగా సంబంధిత కేంద్రాలకు అవసరమైన సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.



## అటవీ ప్రాంత సంరక్షణ కోసం
# సమన్వయంతో కృషి చేయాలి
### జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ భవేష్ మిశ్రా

చూస్తామన్నారు. అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చట్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి ఆయా గ్రామాలలో విరివిగా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టాలని, చిరుతలు, ఇతర వన్యప్రాణులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్న చోట వాహనాల వేగాన్ని నియంత్రించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అటవీ సంపద పరిరక్షణ కోసం జిల్లాలో అవసరమైన సరిహద్దు ప్రదేశాలలో చెక్ పోస్టుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జల సంరక్షణ, భూగర్భ జల వనరుల పెంపు కోసం అటవీ ప్రాంతాలలో చెక్ డ్యాంలను నాణ్యతతో నిర్మించాలని, వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. ఆర్మూర్ నగర వాటిక, నిజామాబాద్ లోని ఖిల్లా, నందిపేట లోని ఎస్సారెస్పి బ్యాక్ వాటర్ ఏరియా, అంకాపూర్ లోని మోడల్ స్కూల్ తదితర చోట్ల అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీ.సీ.పీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, ట్రైనీ ఆర్డీఓ సందీప్, ఏ.సీ.పీలు ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, అటవీ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహాపాదయాత్రను విజయవంతం చేయండి

○బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు..

○డబల్ రోడ్డు మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ..

○ఎమ్మెల్యే పై బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహం..

గన్నేరువరం, ఆగస్టు 19 (జనంసాక్షి): ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21న తలపెట్టిన మహా పాదయాత్ర పోస్టర్ ను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మాజీ జడ్పీటీసీలు మాడుగుల రవీందర్, సిద్ధం వేణు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గన్నేరువరం మండలాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి, డబుల్ రోడ్డు నిర్మాణానికి 71 కోట్ల నిధులు మంజూరు చేస్తే ఆ డబుల్ రోడ్డు ను మూడు సంవత్సరాల కాలమైనప్పటికీ పూర్తి చేయకపోవడం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. మాజీ జెడ్పిటిసి సిద్ధం వేణు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గత ప్రభుత్వం తలపెట్టిన పనులను ఎమ్మెల్యే పూర్తి చేయలేకపోతున్నాడని, ఇక్కడ నిధులను మంత్రి కోమటిరెడ్డి తరలించుక పోతే నోరు మెదపని దద్దమ్మ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేపడితే మేము కూడా ఆయనతోపాటు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని కవ్వంపల్లి చచ్చుడా గంప వెంకన్న చచ్చుడా రేవంత్ రెడ్డి దిగివొచ్చుడా తేల్చుకుందామని సవాల్ విసిరారు. ఈనెల 21న జరిగే మహాపాదయాత్రలో రాజకీయ పార్టీలకు అతీతంగా యువకులు, రైతులు, ఆటో యూనియన్ నాయకులు, పెద్ద ఎత్తున ప్రజానీకం తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాత సుధాకర్,గుడెల్లి ఆంజనేయులు,గొల్లపల్లి రవి,మీసాల ప్రభాకర్, చింతల రవి,కాంతాల విక్రమ్ రెడ్డి, పురుషోత్తం కిషన్,బోయిని కుమార్,పత్తి అంజి, అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



## మురికి కాలువ దాటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సిందే..

గంభీరావుపేట, ఆగస్టు 19, జనంసాక్షి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలు మురికి కాలువ దాటాల్సిన పరిస్థితి నెలకొంది.దీంతో రోగులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు.ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లు తోంది. మురుగు నీటి కారణంగా దోమలు వృద్ధి చెంది ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు పరిశుభ్రతపై సూచనలు చేసే వైద్య కేంద్రం వద్దే అపరిశుభ్ర పరిస్థితులు ఉండటంపై విమర్శలు వస్తున్నాయి. మురికి కాలువకు వెంటనే మరమ్మతులు చేపట్టి మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ

## ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**సుల్తానాబాద్,ఆగస్టు 19(జనంసాక్షి) :**

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో బుధవారం రూ.219 కోట్ల 67 లక్షల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తో కలిసి శంకుస్థాపన చేసారు.ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ఎమ్మెల్యే విజయరమణారావు ఎల్లప్పుడూ పెద్దపల్లి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత భారీ మొత్తంలో రహదారి పనులు చేపట్టడం లేదన్నారు. హెచ్ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులు చేపడుతున్నామని, నేడు శంకుస్థాపన చేసిన రహదారి పనులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పనులు వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు.రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రహదారులు సంక్షేమ పథకాలతో సమానంగా అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని మంత్రి అన్నారు. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని, ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోసి సాగునీరు అందించడంతో రికార్డు స్థాయిలో సాగు నమోదైందని తెలిపారు. నెహ్రూ హయాంలో నిర్మించిన అనేక ప్రాజెక్టులు ఇప్పటికీ సురక్షితంగా ఉండి లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాయని పేర్కొన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ విజయరమణారావు విక్రమార్కుడిలా ప్రజలు, రైతుల కోసం నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన మంత్రి పదవిని త్యాగం చేసి ఉద్యమానికి మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు.గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కఠిన పరిస్థితుల్లోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని, ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇటీవల టీమ్స్ ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు విఫలమైన సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతుల నుంచి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,700 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు.ప్రభుత్వ విప్ విజయరమణారావు కృషితో పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్, అవసరమైన ప్రభుత్వ భవనాలు, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. రూ.1,700 కోట్ల రహదారి పనులతో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా రవాణా చేసుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్నందున గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి సంవత్సరంలో 3,500 ఇళ్లు



మంజూరు చేయగా, ప్రస్తుతం మరో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో మహిళలకు అందించిన పావలా వడ్డీ రుణాల పథకాన్ని విస్మరించారని, ప్రస్తుత ప్రభుత్వం వడ్డీలేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్--రామగుండం గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల్లో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో సుమారు రూ.180 కోట్ల విలువైన హెచ్ఏఎం రహదారి పనులకు నేడు శంకుస్థాపన చేశామని అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్దపల్లి బైపాస్ రహదారికి మంజూరు వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.82 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను ముఖ్యమంత్రి సహకారంతో త్వరలో విడుదల చేయిస్తామని, ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ రహదారిని పూర్తి చేసి ఆర్అండ్‌బీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.సుల్తానాబాద్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ రహదారి అత్యవసరమని ప్రభుత్వ విప్ తెలిపారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి నియోజకవర్గానికి కేంద్ర గ్రాంట్లు, నాన్‌ప్లాన్ నిధుల కింద అనేక రహదారులు మంజూరయ్యాయని విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా 40 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, 11 పీఏసీఎస్‌ల సమన్వయంతో నాబార్డ్ రుణం ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అనుమతులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.ఒక్క పంట కాలంలోనే పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు చేసి పది రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశామని అన్నారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని, సుల్తానాబాద్‌లో కొత్త ఐబీ అతిథి గృహం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని కోరారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గానికి మరిన్ని హెచ్ఏఎం రహదారులు మంజూరు చేయాలని ఆర్అండ్‌బీ మంత్రిని కోరారు. హైదరాబాద్-రామగుండం రహదారి నిర్వహణ సక్రమంగా లేదని, ఈ రహదారిని విస్తరించడంతో పాటు అవసరమైతే కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు ఉట్ల వరప్రసాద్, గాజుల రాజమల్లు, భాకం సాయికిరణ్, తొ ్రి కొండ ప్రభాకర్, గరిగే శోభారాణి శ్రీనివాస్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, సిద్ధ తిరుపతి, గా దాసు మంజుల రవీందర్, చింతల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచులు నామని రాజిరెడ్డి, కో సాయికిరణ్, కాంపల్లి సతీష్, వీరగోని రమేష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్లు కల్లేపల్లి జానీ, అన్నేడి భాస్కర్ రెడ్డి, గౌరవెల్లి మురళీధర్ రావు, వైస్ చైర్మన్ బండారి రమేష్, సయ్యద్ మస్రత్, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తోపాటు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎడపల్లి సహకార సంఘంలో ఎరువుల కుంభకోణం

- ◆చేతివాటం ప్రదర్శించిన సేల్స్ మెన్లు
- ◆రూ 28 లక్షల రూపాయల దుర్వినియోగం
- ◆ప్రత్యేక అధికారి రమావతి హయాంలో బట్టబయలు..




**ఎడపల్లి, ఆగస్టు 19 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘంలో ఎరువుల విక్రయానికి సంబంధించి 28 లక్షల రూపాయల దుర్వినియోగం అయినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. సహకార సంఘం పాలకవర్గం నియమించుకున్న ముగ్గురు సేల్స్ మెన్లు ఈ నిధులు దుర్వినియోనికి పాల్పడినట్లు సమాచారం. ఎడపల్లి సహకార సంఘం ప్రత్యేక అధికారి ఫీల్డ్ ఆఫీసర్ అయిన రమావతి ఈ ఎరువుల కుంభకోణంను బట్టబయలు చేసినట్లు సమాచారం. ఇక వివరాలోకి వెళ్తే వెళితే ఎడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘంలో కోట్లల్లో ఎరువుల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. అయితే ఇందుకు సంబంధించి ఎడపల్లి సహకార సంఘం పరిధిలోని ఎడపల్లి, కుర్నాపల్లి, తానాకలాన్, ధర్మారం మంగళ్ పాడు గ్రామాలలో గల సహకార సంఘం గోదాములకు సంబంధించి ఎరువులను రైతులకు విక్రయిస్తుంటారు. అందులో భాగంగా ఎడపల్లి సహకార సంఘం నియమించుకున్న ముగ్గురు సేల్స్ మెన్లు ఎరువులకు సంబంధించిన లావాదేవీలను చూసే విధంగా సంబంధిత శాఖ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇదే అదునుగా భావించిన సేల్స్ మెన్లు మొత్తం 28 లక్షల వరకు ఎరువుల విక్రయానికి సంబంధించిన నిధులను పక్కదారి పట్టించి తమ స్వంతానికి వాడుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఒక్క సేల్స్ మెన్ 25 లక్షలు, మరో సెల్స్ మెన్ 3 లక్షలు, మరో సేల్స్ మెన్ రెండు లక్షల 80 వేల వరకు వాడుకున్నట్లు ఎడపల్లి సహకార సంఘం కార్యదర్శి రాజారాం స్పష్టం చేశారు. కాగా ఇందులో రెండు లక్షల 80వేల రూపాయలు వరకు వాడుకున్న సేల్స్ మెన్ తిరిగి సంఘంకు డబ్బులు చెల్లించినట్లు సమాచారం. అయితే సహకార సంఘంలో ఇంత పెద్ద మొత్తంలో ఎరువుల కుంభకోణం జరుగుతుండగా సంబంధిత అధికారులు దుర్వినియోగం అయ్యేవరకు గుర్తించకపోవడంలో గల మతలబు ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదు. ప్రత్యేక అధికారిగా వ్యవహరించిన రమావతి హయాంలో ఈ కుంభకోణం బట్టబయలు అయినట్లు సమాచారం. కోట్లాది రూపాయల టర్నోవర్ అయ్యే ఎడపల్లి సహకార సంఘం లావాదేవీల విషయంలో సంబంధిత అధికారులు ఆశించినంత దృష్టిసారించకపోవడంతోనే కిందిస్థాయి సిబ్బంది చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు లేకపోలేదు. అయితే సదరు సేల్స్ మేన్లపై రికవరీ చర్యలు తీసుకోవాలని కోరుతూ పాలకవర్గం తీర్మానం చేసి జిల్లా సహకార సంఘం అధికారులకు సమర్పించినట్లు సమాచారం.

**నిధులను రికవరీ చేసి చర్యలు తీసుకుంటాం :జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావు**

ఈ విషయమై జనంసాక్షి జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావును వివరణ కోరగా, ఎడపల్లి సహకార సంఘంలో ఎరువుల విక్రయానికి సంబంధించి నిధులు దుర్వినియోగం అయిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. అయితే సంబంధిత సేల్స్ మెన్ల నుండి డబ్బులను తిరిగి చెల్లిస్తామని వారితో సంతకం తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే వారి వేతనంను సంఘంకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే పూర్తి నివేదిక వచ్చిన తర్వాత సదరు సేల్స్ మెన్లు రికవరీ డబ్బులు చెల్లించకుంటే వారి ఆస్తులు జప్తు చేసి నిధులను జమ చేయడం జరుగుతుందని జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావు వివరించారు. మునుముందు ఇలాంటి చర్యలు జరగకుండా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## పదవులన్నీ అనుభవించి..
# పార్టీ వీడటం దారుణం..

**ఎంపీటీసీ,వైస్ ఎంపీపీ, సర్పంచ్ గా అవకాశమిస్తే నమ్మకద్రోహం చేస్తారా..**

**చిగురుమామిడి సర్పంచ్ కాంగ్రెస్ లో చేరికపై మండిపడ్డ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..**



**చిగురుమామిడి ఆగస్టు 19 (జనంసాక్షి):** దశాబ్ద కాలంగా బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీలో ఉంటూ ఎన్నో ఉన్నత పదవులు అనుభవించి,ఇప్పుడు స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ తీరుపై చిగురుమామిడి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం మండల కేంద్రంలో మామిడి అంజయ్య విలేకరులతో మాట్లాడుతూ గతంలో సదరు నేతలకు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపీటీసీగా,వైస్ ఎంపీపీగా, ఎంపీపీగా,రైతుబంధు కోఆర్డినేటర్గా,గ్రామ శాఖ అధ్యక్షుడిగా, ప్రస్తుతం సర్పంచ్గా అనేక రాజకీయ అవకాశాలు కల్పిస్తే నమ్మకద్రోహం చేస్తారా అంటూ ప్రశ్నించారు.కేవలం తన స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీ మారుతూ గ్రామ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ లోకి వెళ్తున్నానంటూ తప్పుడు ప్రకటనలు చేయడం హాస్యాస్పదమన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్లో చేరి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిని ప్రజలు గమనిస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెబుతారని అంజయ్య హెచ్చరించారు.



# త్వరితగతిన మొక్కలు నాటాలి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ..**

**గోదావరిఖని, జనంసాక్షి :** వర్షాలు విస్తారంగా కురుస్తున్న దృష్ట్యా త్వరితగతిన మొక్కలు నాటి వన మహోత్సవం లక్ష్యం అధిగమించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సీజన్ లో నాలుగు లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. అవసరమైన మొక్కలు , ఎరవు ,మట్టి సిద్దంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను కూడా గుర్తించాలని అన్నారు. చేయూత ఫించన్ల అర్హుల జాబితా రూపొందించడానికి ఆగస్ట్ 31, 2026 తో గడువు ముగియనున్ననీదున డివిజన్ లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి సందేహాలు తీర్చడంతో పాటు ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. స్వీకరించిన ధరఖాస్తులను అర్హులు నష్టపోకుండా నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అర్హుల నుండి ఇందిరమ్మ ఇండ్ల కొరకు నిర్ణీత పత్రాలతో సహా ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లు మెరగుపర్చడానికి భువన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. నీటి బిల్లుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. డివిజన్ లలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న కట్టడాలు , నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలు గుర్తించి సంబందిత పట్టణ ప్రణాళికా విభాగం అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎ సి పి శ్రీహరి , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గడ్కోల్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాలతో కార్యక్రమం..**

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు**

**సిరికొండ, ఆగస్టు 19, (జనం సాక్షి ):** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.లఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరనుంది.ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.సొంతింటి కల సాకారం కానుండటంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నాయకులు తెలిపారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గడ్కోల్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.వేల్పూరు గంగారెడ్డి, తలారి హేమంత్ హాజరయ్యారు.గ్రామ కార్యదర్శి తిరుపతి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామస్థులు సైతం భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు.గడ్కోల్ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రీసైక్లింగ్‌పై పోలీసుల చర్య



**సిరికొండ ఆగస్టు 19 (జనం సాక్షి )** కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీ బాలాజీ రైస్ మిల్ యజమాని బెజగం భాస్కర్, ూ/నీ వెంకటేశం అను వ్యక్తి ప్రజా పంపిణీ వ్యవస్థ (ఖఆూ) ద్వారా సరఫరా చేయబడే బియ్యాన్ని అక్రమంగా రీసైక్లింగ్ చేసి లారీలో లోడ్ చేస్తున్న సమయంలో పోలీసులకు పట్టుబడ్డాడు.ఈ సందర్భంగా సదరు వ్యక్తి వద్ద నుండి 564 బియ్యం సంచులను స్వాధీనం చేసుకోగా, వాటి మొత్తం బరువు సుమారుగా 284 క్వింటాళ్లు ఉండగా, వాటి విలువ సుమారుగా రూ.14,17,500/- గా అంచనా వేయబడింది.ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా రీసైక్లింగ్ చేసి తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, బెజగం భాస్కర్‌పై కేసు నమోదు చేసి, అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న 284 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంతో పాటు లారీని సీజ్ చేయడం జరిగింది.ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, రీసైక్లింగ్ చేయడం, నిల్వ చేయడం లేదా తరలించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# ఫోటోగ్రాఫీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**కథలాపూర్ ఆగస్టు 19 (జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కథలాపూర్ మండల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా క్లబ్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు పాల్గొని ఫోటోగ్రఫీ రంగం ప్రాధాన్యతను, సమాజంలో ఫోటోగ్రాఫర్ల పాత్రను గుర్తుచేసుకున్నారు. సీనియర్ ఫోటోగ్రాఫర్లను పిలిచి సన్మాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో సిరికొండ మాజీ ఎంపీటీసీ దొప్పాలా హైమావతి జలంధర్ ఫోటోగ్రాఫర్ల అందరికీ సన్మానం చేసి ఫోటోగ్రాఫర్ల ఇబ్బందులను ఫోటోగ్రఫీ ద్వారా చారిత్రక ఘట్టాలను, సామాజిక కార్యక్రమాలను భద్రపరుస్తూ ప్రజలకు సమాచారాన్ని అందించడంలో ఫోటోగ్రాఫర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు తూర్పాటి తిరుపతి కోశాధికారి దర్శనాల లతీష్. జిల్లా ఫోటోగ్రఫీ నెంబర్స్ గోవర్ధన్, గుండేటి సురేష్, మాజీ అధ్యక్షుడు చినుకు అశోక్, కథలాపూర్ సర్పంచ్ నావనంది శేఖర్, ఉప సర్పంచ్ చెట్టు పెల్లి ప్రసాద్, ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ గత చరిత్రకు సాక్షి



- ఫోటో, వీడియో జర్నలిస్టుల సేవలు అమూల్యం
- ప్రభుత్వం ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించక పోవడం బాదాకరం
- బీజేపీ అధికారంలోకి వస్తే వారి సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవమున ఫోటో, వీడియో జర్నలిస్టులను సన్మానించిన కేంద్ర మంత్రి బండి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19 (జనంసాక్షి) :** ఫోటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు ఆ క్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫోటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదని, గత చరిత్రకు, వర్తమాన కాలానికి సాక్షి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రోజు కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గ్రుహంలో ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ... ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల సేవలను కొనియాడారు.
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటో, వీడియో జర్నలిస్టులందరికీ శుభాకాంక్షలు. వెయ్యి పదాలు చెప్పలేని భావాన్ని ఒక్క ఫోటో చెబుతుందని, లక్ష అక్షరాల సారాంశాన్ని ఒకే ఒక్క 'చిత్రం' ఆవిష్కరిస్తుందని, ఫోటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు. ఆ క్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫోటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదని కాలానికి సాక్షులు అని వారు తెలిపారు. బాధాకరమేందంటే దేశంలో జరుగుతున్న పరిణామాలన్నింటినీ తన కంటితో ప్రపంచానికి చూపించే ఫోటో, వీడియో జర్నలిస్టులు పడుతున్న బాధలు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. ఉండటానికి ఇల్లు లేక, కుటుంబాన్ని పోషించుకోలేక, చాలీ చాలని జీతాలు నెట్టుకొస్తున్నరు. కొద్దిమంది మినహా చాలా మీడియా సంస్థల యాజమాన్యాలు వారిపట్ల చిన్నచూపు చూస్తున్నాయన్నారు. ప్రభుత్వం సైతం వారిని ఆదుకోకపోవడం బాధాకరం. రోగమొచ్చి ఆసుపత్రిలో చేరితే చికిత్స చేసుకునే స్థోమత ఉండటం లేదు. వారికి ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదు. వారికి కనీస వేతనాల్లేవు. ఉద్యోగ భద్రత లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు కనీస వేతనాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. అట్లాగే వారికి ఇండ్ల స్థలాలతోపాటు ఇండ్లను కట్టించి ఇవ్వాలని, ఆర్దికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని తెలిపారు. ప్రజలకు మంచి చేసేందుకు పాటుపడుతున్న ఫోటో, వీడియో జర్నలిస్టులకు నేనెప్పుడూ అండగా ఉంటానని, నాకు చేతనైనంత మేరకు సాయం చేస్తా, ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదు, ఇండ్లు నిర్మించి ఇస్తాం. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏ జబ్బు వచ్చినా ఉచితంగా చికిత్స చేసుకునేలా హెల్త్ కార్డులిస్తాం. వారికి కనీస వేతనాలుసహా జీవన ప్రమాణాల మెరుగు కోసం అవసమైన అన్ని చర్యలూ తీసుకుంటామని హామీ ఇస్తున్నానని కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహేష్ నేత్రదానం



**రాయికల్ ఆగస్టు 19 జనంసాక్షి :** రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన అలకుంట మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషాద సమయంలోనూ మహేష్ కుటుంబ సభ్యులు గొప్ప మానవతా నిర్ణయం తీసుకున్నారు.మహేష్ తల్లిదండ్రులు అలకుంట పోచయ్య, లక్ష్మి మరియు సోదరుడు సంతోష్ మహేష్ కళ్లను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. మహేష్ కళ్లను హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ నేత్ర ఆసుపత్రి వైద్య బృందం సేకరించింది.భౌతికంగా మన మధ్య లేకపోయినా మహేష్ కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు ప్రసరించనుంది. అవయవదానం, నేత్రదానం మహాదానం అనే సందేశాన్ని మహేష్ కుటుంబ సభ్యులు తమ చేతల ద్వారా సమాజానికి చాటిచెప్పారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల అవగాహన పెంచుకొని మరణాంతరం తమ కళ్ళను దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ నేత్రదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యుల సేవాభావాన్ని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రాజేష్,మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ, ఎస్సై సుధీర్ రావు, ఏఎస్సై దేవేందర్, ఫోరెన్సిక్ వైద్యులు శ్రీనివాస్,నరేష్, రాజలింగం,పాపయ్య తదితరులు కుటుంబాన్ని పరామర్శించి అభినందించారు.



## హుజూరాబాద్‌లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**హుజూరాబాద్, ఆగస్టు 19 (జనం సాక్షి):** హుజురాబాద్ పట్టణంలోనీ డిసిఎంఎస్ కాంప్లెక్స్ వద్ద 'ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం' వేడుకలు స్థానిక ఫోటో ౘ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తలకొక్కుల ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ తో కలిసి ప్రతినిధులు, సభ్యులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫోటోగ్రఫీ రంగంలో సుదీర్ఘ సేవలు అందించిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఐత రాజేందర్ ను, వచ్చిన అతిథులను అసోసియేషన్ ప్రతినిధులు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.? కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్లు అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి గౌడ్, ఉపాధ్యక్షుడు యాకుబ్ అలీ, ఎడ్ల కుమారస్వామి, కోశాధికారి మధుకర్, జిల్లా నాయకులు బింగి మురళి, భాషబోయిన రాజేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు, కామనీ రవీందర్, ఫోటోగ్రాఫర్లు మాడ రవీందర్ రెడ్డి, వోడపల్లి రాజు, రాజేషు, రాజేంద్రప్రసాద్, చక్రపాణి, నరేందర్, బండి రమేష్, బిక్షపతి, అశోక్, సుధాకర్, మోహన్, సృజన్ కుమార్, సొల్లు యాదగిరి, యూనియన్ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డివైడర్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి కి వినతి

### - కోమండ్లపల్లి నుండి నీరుకుల్ల వరకు,బిటి రోడ్డు నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు

### - సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్

సుల్తానాబాద్,ఆగస్టు 19(జనంసాక్షి) :
నీరుకుల్ల కో మండ్లపల్లి, కాట్న పల్లి రహదారి జంక్షన్ లో తరచూ ప్రమాదాలకు నిలయంగా మారిందని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకుగాను, డివైడర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లగా, పలు అభివృద్ధి శంకుస్థాపనల నేపథ్యంలో సుల్తానాబాద్ కు విచ్చేసిన రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సమావేశంలో విజయ రమణారావు విజ్ఞప్తి చేశారు. డివైడర్ కు అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు.కొమండ్లపల్లి నుండి నీరుకుల్ల వరకు రోడ్డు నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు అయినట్లు నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్ తెలిపారు. మూడు కోట్లు మంజూరు చేయించినందుకు గాను ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సర్పంచ్ కాంపల్లి సతీష్ కుమార్,పొన్నం చంద్రయ్య గౌడ్,నీరుకుల్ల గ్రామానికి చెందిన యూత్ నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.





## కొండగట్టులో ముగిసిన శ్రావణ సప్తాహ ఉత్సవాలు

**మల్యాల ఆగస్టు 19 (జనం సాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆగస్టు 13 నుంచి 19 వరకు నిర్వహించిన శ్రావణ సప్తాహ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.చివరి రోజు బుధవారం అష్టోత్తర శతకలి శాభిషేకం మరియు సాయంకాలం సహస్రదీపాలంకరణ గరుడ వాహన సేవ కార్యక్రమాలతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఏడు రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు,అలంకరణలు మరియు అభిషేకాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఈవో అంజనారెడ్డి,ఏఈఓ హరినాథ్,సూపర్డెంట్లు చంద్రశేఖర్,సునీల్ వేద పండితులు అర్చకులు జితేందర్,కపిలేశ్వర శర్మ,రామకృష్ణ,చిరంజీవి మరియు ఇతర అర్చక బృందం ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## ఆదర్శం ఆ కౌన్సిలర్. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం



**సుల్తానాబాద్,ఆగస్టు 19(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అమిరి శెట్టి శ్రావణి బుధవారం ఉదయం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించి బిడ్డకు జన్మనిచ్చారు.కౌన్సిలర్ ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెండెంట్ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు తెలిపారు.

# 8వ కాలనీకి చేరిన శ్రీకృష్ణ సేవ విద్యా చైతన్య యాత్ర



**8వ కాలనీ (జనంసాక్షి) ఆగస్టు 19:** జిల్లా వ్యాప్తంగా 21 రోజుల పాటు కొనసాగుతున్న శ్రీకృష్ణ సేవ విద్యా చైతన్య యాత్ర బుధవారం 8వ కాలనీకి చేరుకుంది. ఆగస్టు 14న ప్రారంభమైన ఈ యాత్ర సెప్టెంబర్ 3వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో కొనసాగనుంది. 8వ కాలనీకి యాత్ర చేరుకున్న సందర్భంగా స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. యాత్రలో భాగంగా శ్రీకృష్ణుడి సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు విద్యపై అవగాహన పెంపొందించడం, యువతలో సేవాభావం, సామాజిక బాధ్యతలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన మారం తిరుపతి యాదవ్, గౌరెల్ల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సన్న యాదవ్ తదితరులు యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రతి గ్రామం, కాలనీ, పట్టణంలో ప్రజలను కలుసుకుంటూ విద్య, సేవ, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 8వ కాలనీలో యాత్రకు ప్రజల నుంచి లభించిన స్పందన పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం యాత్ర తదుపరి ప్రాంతానికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో 8వ కాలనీ యాదవ సంఘం అధ్యక్షుడు గద్దం తిరుపతి యాదవ్, కేశవులు, దోరగాండ్ల సాంబమూర్తి, కుమార్ యాదవ్, సత్యం యాదవ్, కొమురయ్య యాదవ్, శంకర్ యాదవ్, రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల కనీస వసతులను డీఈవో పరిశీలన

**గంభీరావుపేట, ఆగస్టు 19, జనం సాక్షి:** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులను జిల్లా విద్యాధికారి మొండయ్య బుధవారం పరిశీలించారు. ఇటీవల ప్రజావాణిలో తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు పాఠశాలను సందర్శించిన ఆయన మూత్రశాలలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. నీటి సమస్యను ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ప్రస్తావించగా, గ్రంథాలయం వద్ద ఉన్న బోరు మోటార్ ద్వారా నీటి సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు.





## 8 కిలోల భారీ ఓవేరియన్ సిస్ట్ తొలగింపు

**మెట్ పల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి)** శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఓ మహిళకు ఏర్పడిన సుమారు 8 కిలోల భారీ ఓవేరియన్ సిస్ట్ ను శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు.
పెద్ద పరిమాణంలో ఉన్న ఈ సిస్ట్‌కు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం శస్త్రచికిత్స చేయాలని వైద్యులు నిర్ణయించారు. అనంతరం డా.పి రవి , ఎమ్ ఎస్ , జనరల్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్స నిర్వహించి సుమారు 8 కిలోల బరువున్న సిస్ట్‌ను తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం రోగిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అవసరమైన చికిత్స అందిస్తున్నారు. శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మెట్పల్లి వైద్య బృందం సమన్వయంతో ఈ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం
## మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్



**మానకొండూర్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** మానకొండూరు బాలుర ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రోగ్రాంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ తరఫున 'నషా ముక్త్ భారత్ అభియాన్' ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజలు సమష్టిగా కృషి చేయాలని మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**చందుర్తి (జనం సాక్షి ):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఛాయా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. అనంతరం కెమెరా సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ జెండాను ఎగరవేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి లూయిస్ డాకురే అని వారు చేసిన కృషితోనే తమ కుటుంబాలు ఈ స్థాయికి వచ్చామని ఆయన గొప్ప తనాన్ని కొనియాడారు. ఈకార్యక్రమంలో గౌరవ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆసినిపర్తి కుమార్, అధ్యక్షులు తాళ్లపల్లి మహిపాల్, ప్రధాన కార్యదర్శి బత్తుల ఉదయ్ కుమార్, కోశాధికారి గుడిసె రమేష్, ఉపాధ్యక్షులు కొడగంటి ప్రశాంత్, సలహాదారులు కైర లింగయ్య, గ్రామ సర్పంచ్ పులి సత్యం, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, బీజేపీ నాయకులు మార్త సత్తయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్,నాయకులు దారం చంద్రం,దుమ్ము అంజయ్య, పులి నారాయణ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ సంఘం జాయింట్ సెక్రటరీగా శ్రీనాథ్ రాజ్



**గంభీరావుపేట, ఆగస్టు 19, జనంసాక్షి:** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సంఘం ఎన్నికల్లో గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ శ్రీనాథ్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శ్రీనాథ్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. పోలీస్ సంఘం కోసం ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్టాపన

**రాయికల్ ఆగస్టు 19జనం సాక్షి :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ధ్వజస్థంభ యంత్ర పున ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అంగడి మఠం భువనేశ్వర్, శ్రీ జ్ఞానేశ్వర శాస్త్రి , గురులింగం మఠం వినయ్, విక్రమ్, చేతుల మీదుగా ధ్వజ యంత్ర పునప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం,మంగళవారం, బుధవారం రోజున కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, కలన్యాసం, కళాహోమం, గణపతి హోమం,మంగళారతి మంత్ర పుష్పం, అన్నబలి,అష్టబలి, ప్రాణ ప్రతిష్ట, శాంతి కళ్యాణం, మహా మంగళహారతి, కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, పాలక వర్గ సభ్యులు, అన్న దాన కమిటీ చైర్మన్ దాసారపు వేణు రావు కమిటీ సభ్యులు, గుడి ఆణువంశిక సభ్యులు, మరియు స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు, అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## అంతర్జాతీయ చెస్ క్రీడాకారుడు శౌనక్ నుసన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ క్రైమ్, ఆగస్టు 19 ( జనంసాక్షి) :** స్పెయిన్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన కరీంనగర్‌కు చెందిన యువ చెస్ క్రీడాకారుడు శౌనక్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఈ అభినందన కార్యక్రమం ఘనంగా జరిగింది. జూలై 2 నుండి ఆగస్టు 1 వరకు స్పెయిన్‌లో అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఈ టోర్నీలో అద్భుతంగా ఆడిన శౌనక్ 175 ఎఫ్ఐడీఈ రేటింగ్ పాయింట్లు సాధించారు. చిన్న వయస్సులోనే మాస్టర్ సీఎం, ఎఫ్ఎం టైటిల్స్ సాధించడం విశేషం. చిన్నతనంలోనే అంతర్జాతీయ స్థాయిలో అరుదైన విజయాలు సాధించి, కరీంనగర్ కీర్తిని ఇనుమడింపజేయడం జిల్లాకే గర్వకారణమని బండి సంజయ్ కొనియాడారు. ఈ సందర్భంగా శౌనక్ తల్లిదండ్రులతో పాటు కోచ్‌లు రామరాజు, అనూప్ కుమార్‌లను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, శౌనక్ తల్లిదండ్రులు ప్రసాద్, అపూర్వ, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అంజన్న అంతరాలయంలో మరమ్మత్తులు
### 2 రోజులు దర్శనాలు రద్దు

**మల్యాల ఆగస్టు 19 (జనంసాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టుశ్రీ ఆంజనేయ స్వామి గర్భాలయము లో ఆగస్టు 20,21వ తేదీలలో మరమ్మతు పనులు జరుగుచున్నందున 2 రోజులపాటు అంతరాలయ దర్శనములు రద్దు చేసినట్లు తిరిగి ఆగస్టు 22 వతేదీ శనివారం రోజున అంతరాలయ దర్శనములు పునఃప్రారంభించబడునని కావున భక్తులు విషయాన్ని గమనించి భక్తులు సహకరించాలని ఆలయ ఈవో అంజనారెడ్డి ప్రకటనలో కోరారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

## దుద్దెనపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభం

సైదాపూర్ ఆగస్టు 19 (జనంసాక్షి)
"పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా దుద్దెనపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు.
అనంతరం రైతు వేదికలో నిర్వహించిన పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులతో మంత్రి నేరుగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దుద్దెనపల్లి గ్రామంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు.
సైదాపూర్ మండలంలో మొదటి దశలో 486 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 370 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 170 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి.నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యం. అత్యంత పేదలు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యతతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు**

అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్, హెచ్ఐవి, బోదకాలు, తలసేమియా తదితర బాధితులకు సంతృప్త స్థాయిలో పింఛన్లు మంజూరు చేయడానికి ఈ నెల 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మంత్రి తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుంది. ఎవరి సమస్యలు ఉన్నా లిఖితపూర్వకంగా ఇవ్వండి.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం" అని మంత్రి అన్నారు.

**గౌరవెల్లి ప్రాజెక్టు పనులు వేగంగా**

గౌరవెల్లి ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని, ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గౌరవెల్లి కాలువలకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పారు.ఎల్ఎండీ నుంచి వచ్చే నీటి ప్రాజెక్టు చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ముఖ్యమంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించామని, త్వరలోనే అనుమతి వస్తుందని తెలిపారు. ఎంఎంఆర్ కింద ఆగిపోయిన పనులకు కూడా త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

**వర్షాభావ పరిస్థితుల్లో నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రతి చుక్క నీటిని సంరక్షించుకోవాలని మంత్రి సూచించారు. జలసిరి కార్యక్రమం ద్వారా బోర్‌వెల్ ఇంజెక్షన్ పాయింట్లు, ఇళ్లపై నుంచి వచ్చే వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.
వర్షాలు తక్కువగా ఉన్నందున రైతులు వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎరువుల వినియోగం, యాప్ ద్వారా ఆన్‌లైన్ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలి**

గ్రామంలో ఆయిల్‌పామ్ సాగును పెద్దఎత్తున చేపట్టాలని మంత్రి సూచించారు. 200 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు పూర్తి చేసిన గ్రామ పంచాయతీలకు అభివృద్ధి పనుల కోసం రూ.5 లక్షలు అందిస్తామని తెలిపారు.గ్రామాల్లో స్టీల్ బ్యాంకుల వినియోగాన్ని పెంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.

**గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి**

దుద్దెనపల్లి?మొగిలిపల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.56 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం స్లాబ్ పూర్తయిందని, జిమ్ కూడా మంజూరు చేసినట్లు వెల్లడించారు.
గ్రామ సమైక్య భవనాలు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొత్తగా నిర్మిస్తున్న ప్రతి పనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు.

**ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం**

వర్షాలు లేకపోవడంతో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు తగ్గినప్పటికీ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

**పీఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి**

ప్రజలు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇంటిపై సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యుత్ మరమ్మతుల కోసం కరెంట్ నిలిపివేయాల్సి వచ్చినప్పుడు ముందుగా గ్రామ ప్రజలకు సమాచారం ఇచ్చిన తర్వాతే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**173 గ్రామాల్లో "పల్లె పల్లెకు పొన్నం అన్న"**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి నిరంతర ప్రక్రియ. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం" అని అన్నారు.
హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో "పల్లె పల్లెకు పొన్నం అన్న ? పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమం ద్వారా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. మండలంలోని ఏది అవసరమైన నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఎంపీడీవో యాదగిరి మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చాడ కొండారెడ్డి వెంకేపల్లి సహకార సంఘం అధ్యక్షులు చైర్మన్ కొత్త తిరుపరెడ్డి సోమారం సర్పంచ్ కందుల అనిత అంజి వివిధ గ్రామాల సర్పంచ్లు సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాస్ ఊస కోయిల రాఘవులు మిట్టపల్లి కిష్టయ్య పంతంగి రవీందర్ కందుల అంజి దాసరి సందీప్ గ్ర, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గన్నేరువరం మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పర్యటన

## మానసా దేవి ఆలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ప్రత్యేక పూజలు

గన్నేరువరం, ఆగస్టు 19 (జనంసాక్షి):
గన్నేరువరం మండలంలోని ఖాసింపేట శ్రీ స్వయంభు మానస దేవి ఆలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తన సొంత గ్రామంలోని మానస దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రాలతో స్వాగతం పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి అమ్మవారి చిత్రపటం అందజేశారు.
గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
నూతనం గా ఎన్నికైన సాయిని మల్లేశంకు బీజేపీ మండల నాయకులు శాలువలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ.. బీజేపీ పార్టీకి నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత తన సొంత మండలానికి రావడానికి చాలా సంతోషంగా ఉందని అన్నారు. భారతీయ జనతా పార్టీని లోగడ ఉన్నటు వంటి మాజీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి వారు చేసినటువంటి కృషిని కొనసాగించడం కొరకు నేను కూడా సర్వదా సదా ప్రయత్నం చేస్తానని అన్నారు.
అదేవిధంగా బండి సంజయ్ యొక్క నేతృత్వంలో రామచంద్ర నేతృత్వంలో నవీన్



నేతృత్వంలో భారతీయ జనతా పార్టీని బూత్ లెవల్లో గ్రామస్థాయిలో కూడా పార్టీని పటిష్టం చేసేసి రాబోయే 2028 లో రాబోయే ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీని తెలంగాణలో రాజ్యస్థాపన కొరకు కృషి చేస్తాం.. ఇప్పటినుండి పునాదులు వేసుకుందాం పార్టీ సూచన మేరకు నా శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తానని భారతీయ జనతా పార్టీ మండల శాఖకు తెలియజేశారు. మండల ఫోటోగ్రాఫర్లకు ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండలంలో రాబోయే ఎలక్షన్ లో మండల పరిషత్, జిల్లా పరిషత్, నియోజవర్గంలో 2028లో సిద్ధంగా ఉంటామని అన్నారు. మండలంలో సమస్యలపై మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో డబుల్ రోడ్డు కోసం ధర్నాలు చేయడం, పాదయాత్రలు చేయడం జరిగిందని, ఎప్పుడు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నుండి ప్రజల కొరకు పనిచేస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెడుతున్న పథకాలు గ్రామ గ్రామాన ఇంటింటికి తెలియజేస్తామని అన్నారు. మండలంలో ఏ సమస్య ఉన్న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నా వంతు కృషి గా నిలబడతాం. నిన్నటి రోజున ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ డబుల్ రోడ్డు కోసం నిహార దీక్ష చేయడం కాదు.. డబుల్ రోడ్డు వేయాల్సిందే అని డిమాండ్ చేశారు. 30 రోజుల్లో పనులు ప్రారంభించక పోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇంకా ఉధృతం చేస్తామని ధర్నాలు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్,బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ,కరివేద మైపాల్ రెడ్డి,జిల్లా నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మండల సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, మచ్చ సాయి కృష్ణ, మునిగంటి లింగయ్య,కుర్ర హరీష్, మచ్చ బాలరాజు, గంట గౌతమ్, నాయకులు కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ యోగాలో విజేతలుగా నిలవాలి ఎమ్మెల్యే గంగుల

## బాల్యం నుంచే యోగాలో శిక్షణ పొందాలి


కరీంనగర్ కల్చర్ ఆగస్టు 19 (జనంసాక్షి)
కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి యోగా పోటీలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యోగాకు పుట్టినిల్లైన భారతదేశం నుంచి కరీంనగర్ జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలని



ఆకాంక్షించారు.చిన్న వయసు నుంచే యోగాలో శిక్షణ పొందితే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం పెంపొందుతుందని గంగుల అన్నారు. ప్రతి ఇంట్లో యోగాభ్యాసం తప్పనిసరి కావాలని, యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కరీంనగర్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి యోగా పోటీల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్‌కు యోగాలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించారని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు స్వర్ణ పతకమే లక్ష్యంగా సాధన చేయాలని సూచించారు. చైర్మన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అసోసియేషన్ కృషి చేస్తోందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొని తమ యోగ విన్యాసాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వి.శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ ప్రిన్సిపల్ కే.శ్రీనివాస్, పొన్నం అనిల్, చల్లా హరిశంకర్, ఎడ్ల అశోక్, మైఖేల్ శ్రీనివాస్, యోగా అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించిన సీఆర్పీ

**రుద్రంగి, ఆగస్టు 19 (జనంసాక్షి)**
రుద్రంగి మండలంలోని రుద్రంగి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో మూడు పాఠశాలలను సెలెక్ట్ చేయడం జరిగింది. వాటిలో రుద్రంగి ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, మానాల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. బుధవారం మానాల ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న రెండవ తరగతి విద్యార్థుల విద్య అభ్యసన స్థాయిని రుద్రంగి సిఆర్పి అంగల శ్రీవాణి పరిశీలించారు.తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎఫ్ఎల్ఎన్( ఫౌండేషనల్ లీటరసీ అండ్ న్యూమరసి) కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలిస్తున్నామన్నారు.ప్రతి విద్యార్థి తన తరగతి స్థాయికి తగ్గట్టుగా ధారాళంగా చదవగలగడం,అక్షర దోషాలు లేకుండా రాయగలగడం, గణితంలో ప్రాథమిక భావనలను అర్థం చేసుకుని లెక్కలు చేయగలగడం వంటి అంశాలను ఈ పరిశీలనలో ప్రధానంగా గుర్తిస్తామని తెలిపారు.విద్యార్థుల చదివే సామర్థ్యం,రాత, అవగాహన స్థాయిని బట్టి వారిని వివిధ స్థాయిలుగా గుర్తించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి,విద్యార్థుల అభ్యసన స్థాయిని బట్టి వారి విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఈ పరిశీలన ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ



కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును హౌస్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**బిఆర్ ఎస్ పార్టీ నాయకులు**

**ముస్తాబాద్ ఆగస్టు 19 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో విలేకరుల



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగమాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూటీమ్స్ హాస్పిటల్ కు సందర్శించుట కొరకు పిలుపునిచ్చిన సందర్భంలో మాజీ మంత్రి హరీష్ రావును కోకాపేటలోని వారి నివాసంలో హౌస్ అరెస్ట్ చేయడాన్ని ముస్తాబాద్ మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము.నర్సంపేటలో అర్ధరాత్రి సర్కార్ పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని ముస్తాబాద్ మండల భారత రాష్ట్ర సమితి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాముఇదేవిధంగా మీరు ప్రజావ్యతిరేకత విధానాలతో వెళితే తప్పకుండా మీకు ప్రజలు వారి భాషలోనే బుద్ధి చెబుతారని తెలియజేస్తు అబద్ధం పునాదుల పైన వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని. విధానాలను గమనించగలరని ప్రజలనుకోరుచున్నాము.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెంగాని మనోహర్.ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, నాయకులు కోడె శ్రీనివాస్,జాంగిర్,శివ కేశవ ఆలయ చైర్మన్ శేరయ్య,యూత్ నాయకుడు మిడిదొడ్డి యాదగిరి, పల్లె సత్యం గౌడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో జప్తు చేసిన వాహనాల బహిరంగ వేలం

**- ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు**

**పెద్దపల్లి,ఆగస్టు 19(జనంసాక్షి) :**
పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడిన (05) వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వాహనాలు 46(2) టి ఎస్. ఎక్సైజ్ చట్టం, 1968 , 13(2) సెక్షన్ టి ఎస్ ప్రొహిబిషన్ యాక్ట్, 1995 ప్రకారం ప్రభుత్వానికి జప్తు చేయబడ్డాయని, క్రైమ్ నం.322/2018/డి పి ఈ ఓ/ఎ ×, తేది 12.08.2026, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, పెద్దపల్లి ఆదేశాల మేరకు ఆగస్టు 20వ తేదీన ఉదయం 11:00 గంటలకు బందారికుంటలోని ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు.
ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు ధరావత్తు (మని డిపాజిట్ ) సొమ్మును డిపాజిట్ చేసి, రసీదు తీసుకోవాలని, ఉదయం 11:00 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారి, పెద్దపల్లి సమక్షంలో వేలం ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు.మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల వారు కార్యాలయ పని వేళల్లో పెద్దపల్లిలోని మద్య నిషేధ (అబ్కారీ) ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..

◆ మైనారిటీ కాలేజీల్లో వెంటనే సిబ్బందిని నియమించాలి..
◆ టిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మైనారిటీ కాలేజీల్లో లెక్చరర్లు, వార్డెన్లు, ఇతర సిబ్బంది లేకుండా విద్యార్థులకు విద్యను అందించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని టిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ తీవ్రంగా విమర్శించారు.లెక్చరర్లు, వార్డెన్లు లేరనే విషయం తెలుసుకున్న బొడ్డు రవీందర్ గోదావరిఖని లోని శాంతి నగర్ లోని మైనారిటీ కాలేజీని సందర్శించి కాలేజీ సిబ్బందితో



పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో మాట్లాడి కాలేజీలో ఉన్న సమస్యలు, సిబ్బంది కొరతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా, పాత్రికేయులతో బొడ్డు రవీందర్ మాట్లాడుతూ? "కేసీఆర్ గారి పాలనలో తెలంగాణలో ఉన్న సుమారు రెండు వందలు మాత్రమే ఉన్న గురుకులాలను వెయ్యి కి పైగా గురుకులాల కు పెంచి, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడమే లక్ష్యంగా గురుకుల వ్యవస్థను బలోపేతం చేశారు.కానీ నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నప్పటికీ మైనారిటీ కాలేజీల్లో లెక్చరర్లు, వార్డెన్లు, ఇతర సిబ్బంది లేకుండా కాలేజీలు నడపడం సిగ్గుచేటు.సిబ్బంది లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుంది? వార్డెన్లు లేకుండా విద్యార్థుల భద్రత, వసతి పరిస్థితులను ఎలా పర్యవేక్షిస్తారు? ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తుపై కనీస బాధ్యత లేదా?వెంటనే మైనారిటీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్, వార్డెన్, ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు పూర్తిస్థాయి విద్యా సౌకర్యాలు కల్పించాలి.కేసీఆర్ గురుకు లాలను పెంచి విద్యార్థులకు భవిష్యత్తు చూపిస్తే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస సిబ్బందిని కూడా ఏర్పాటు చేయకుండా వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం దుర్మార్గం.విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే టిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. సమస్య పరిష్కారం అయ్యే వరకు విద్యార్థుల తరఫున ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తాం." అని బొడ్డు రవీందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి శ్రీకాంత్ , మేకల శ్రీనివాస్ , ఒల్లాల మల్లేశం , పవన్ పత్యం , సదానందం , శంకర్ , తదితరులు ఉన్నారు.

# యువత సమాజ మార్పునకు నడుం బిగించాలి

**-బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**
**-స్వేరోస్ జ్ఞాన సమ్మేళనంను విజయవంతం చేయండి**
**-చలో గంగాధర బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ**

**పెద్దపల్లి,ఆగస్టు 19(జనంసాక్షి) :**
యువత తమ భవిష్యత్తును తమ చేతుల్లోనే కలిగి ఉందని,కేవలం చదువుకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకుంటూ సంపూర్ణ ఐక్యతతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహ వేదికగా ఈ నెల 30న ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే హలో స్వేరో–చలో గంగాధర జ్ఞాన సమ్మేళనం వాల్ పోస్టర్‌ను దాసరి ఉష పలువురు స్వేరోస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు.దేశంలో లేదా సమాజంలో మార్పు రావాలంటే ( ఎ ్ ద . ా న ం గ ా అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం అనే మూడు రంగాలు బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ మూడింటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, చైతన్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.ఈ నెల 30న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రంలో ఈ మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జ్ఞాన సమ్మేళన సభలో స్వేరోస్



వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె వెల్లడించారు.ఈ బహిరంగ సభకు విద్యార్థులు,యువజన సంఘాలు, శ్రేయోభిలాసులు,ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని దాసరి ఉష విజ్ఞప్తి చేశారు.సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22న జానపద దినోత్సవాన్ని విజయవంతం చేయండి

◆కృషి కళా సంస్థ అధ్యక్షులు కాసిపాక రాజమౌళి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 22న గోదావరిఖని ఆర్టీసీ డిపో ముందు గల శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం ప్రాంగణంలో నిర్వహించు జానపద కళోత్సవాలను విజయవంతం చేయాలని కృషి కళా సంస్థ అధ్యక్షులు కాసిపాక రాజమౌళితో పాటు సంస్థ కళాకారులు బోడకుంట వెంకటరాజం సిరిపురం శ్రీనివాస్ అట్ల జగ్గయ్య కాంపెల్లి నరసింగరావు బీరుక లక్ష్మణ్ జనగామ శ్రీనివాస్ పండుగ రాజేశ్వరరావు కనకం రమణయ్య మొదలగువారు ఒక ప్రకటనలో కోరుతున్నారు.ఈ ఉత్సవాలు 22వ తారీఖున సాయంత్రం 4 నాలుగు గంటల నుండి ప్రారంభమవుతాయి పాల్గొనదలచిన కళాకారులు జానపద పాటలు జానపద నృత్య విభాగాలలో తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవలెను. పాల్గొనే కళాకారులు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించనవసరం లేదన్నారు.ఉత్సవాల అనంతరం అతిథుల చేతుల మీదుగా పాల్గొన్న కళాకారులకు ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేయబడును. వివరాలకు సహాయ కార్యదర్శి బీరుక లక్ష్మణ్ 9848268908 లను సంప్రదించగలరు.